వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 11 ఆగస్టు 2022

శాశ్వత నిత్యాన్నదాన పథకానికి 1,70,000 విరాళం

చక్రాయపేట, ఆగస్టు 10ప్రభాతవార్త:

కడప నగరం అక్కాయపల్లె వాస్తవ్యులు పి. ఆంజనేయరాజు, శిరీషకుమారి కుటుంబ సభ్యులు స్వామివారి నిత్యాన్నదాన పథకానికి 1,10,116 రూపాయలు విరాళం ఆలయ అసిస్టెంట్ కమిషనర్ అలవలపాటి ముకుందరెడ్డికి అందించారు. ప్రధాన, ఉప ప్రధాన అర్చకులు కేసరి స్వామి, రాజాస్వామి ప్రత్యేక పూజలు నిర్వహించి తీర్థప్రసాదాలు, స్వామివారి చిత్ర పటం అందజేశారు. అదే విధంగా పులివెందుల వాస్తవ్యులు చంద్ర ఓబులరెడ్డి 20,116లు, నాగరాజు 5000లు, ఇతర భక్తుల నుండి మొత్తం 1,70,000 రూపాయలు విరాళం వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా నిత్యాన్నదాన పథకానికి విరివిగా విరాళాలు అందించాలని అసిస్టెంట్ కమిషనర్ భక్తులకు విజ్ఞప్తి చేశారు.

హార్ ఘర్ తిరుంగాను విజయవంతం చేయండి

ప్రతి ఇంటిపైన జెండా ఎగురవేయాలి : ఆర్డీఓ

మదనపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతి ఇంటిపైన జెండా ఎగురవేయాలని ఆర్డీఓ ఎంఎస్. మురళి తెలిపారు. బుధవారం సబ్‌కలెక్టరేట్ కార్యాలయంలో స్వాతంత్ర్య దినోత్సవం సంబంధించి అన్నిశా ఖల అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాల ఆదేశాల మేరకు ఈనెల 12న పట్టణంలో జాతీయ జెండాలను పట్టి భారీ ర్యాలీ నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ ర్యాలీకి సంబంధించి అధికారులు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించి హర్‌ఘర్ తిరుంగాను విజయవంతం చేయాలన్నారు. 12నుంచి 15వరకు మూడు రోజులుపాటు జరిగే ఉత్సవాలను పండగలా నిర్వహించాలన్నారు. జాతీయ జెండా రూపకర్త పింగళి వెంకయ్యను స్మరించుకొంటూ ఈ ఉత్సవాలను నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయితీరాజ్ ఈఈ చంద్రశేఖర్‌రెడ్డి, ఎంవిఐ నాగభూషన్‌రెడ్డి, తహశీల్దార్ సికె.శ్రీనివాసులు, ఎంపిడిఓ తాజ్‌మస్రూమ్, వివిధశాఖల అధికారులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధిలో వివక్షత

సీసీ రోడ్లలో సమన్యాయం లేదంటూ ఆగ్రహం - మండి పడుతున్న అగ్రహారం, మిద్దెలవారిపాలెం ప్రజలు

రూ.130 కోట్లలో 1వ వార్డుకు వాటా లేదా?

బద్వేలు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

బద్వేలు మున్సిపాలిటీ అభివృద్ధిపథంలో నడుస్తుందని రూ.130 కోట్లు నిధులతో పట్టణం సుందరీకరణగా మారిపోతుందని చెబుతున్న నాయకులకు 1వ వార్డు గుర్తుకు రాలేదా అంటూ మండి పడుతున్నారు. మున్సిపాలిటీలోని 35 వార్డులలో అభివృద్ధి పనులు వేగంగా జరుగుతుంటే 1వ వార్డులో మాత్రం ఇంత వరకూ రూపాయ ఖర్చు కూడా పెట్టిన దాఖలాలు కనపడలేదు. కొన్ని ప్రాంతాల్లో నివాసాలు లేకపోయినా ఖాళీ స్థలాల కోసం రోడ్లు వేస్తున్నారు. భవిష్యత్తులో మళ్ళీ అవకాశం రాదని, ప్రతి సందులోను నివాసాలు లేని స్థలాల వద్ద రియల్ ఎస్టేట్ పెరిగేందుకు రోడ్లు వేస్తుంటే, నిత్యం రద్దీగా ఉండే నివాసాల మధ్య రోడ్లు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాలకుల తీరు పై అధికారుల నిర్లక్ష్యం పై అగ్రహారం, మిద్దెలవారిపాలెం ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. రూ.130 కోట్లు నిధులలో అన్ని వార్డులకు వాటాలు పంచి రోడ్లు వేసే అవకాశం కల్పించినపుడు 1వ వార్డుకు ఎందుకు వాటా కల్పించలేక పోతున్నారు. రోడ్లు వేయడానికి ఎందుకు వెనకడుగు వేస్తున్నారు. ఇక్కడ ప్రజలు ఓట్లు వేయలేదా? లేక మరొక కారణం ఏమైనా ఉందా అని అసహనం వ్యక్తం చేస్తున్నారు. దీనికి తోడు ఇంటి పన్ను, కుళాయి పన్నులు ముక్కు పిండి మరీ వసూలు చేస్తున్నారే మాకు ఎందుకు రోడ్డు వేయరంటూ మండి పడుతున్నారు. మేము వైసీపీ కార్యకర్తలం కాదా? మాకు రోడ్లు అవసరం లేదా? ఎక్కడో ఇళ్లు లేని ప్రాంతాల్లో మీ అవసరాల కోసం, మీ మెహర్బానీల కోసం మీ బంధువులు ఉండే నాలుగు ఇళ్ళ కోసం లక్షలు ఖర్చు పెట్టి రోడ్లు వేసినపుడు ఇంత మంది పేద ప్రజలు, రైతులు ఉన్న వార్డులు కనపడవా? ఇదెక్కడి న్యాయం అంటూ పాలక వర్గంపై మండి పడుతున్నారు. మున్సిపాలిటీ పాలక వర్గం నేతలు కూడా వారికి అవసరమైన ప్రాంతాల్లో రోడ్లు వేస్తున్నారే తప్ప, నివాసాలు ఉండే ప్రాంతాల్లో రోడ్లు వేయలేదని విమర్శలు విన్పిస్తున్నాయి. దీనికి సరైన సమాధానం చెప్పలేక నాయకులు, అధికారులు దిక్కుతోచని స్థితిలో ఉన్నారు. రూ.130 కోట్లు నిధులతో పనులు ప్రారంభించి నెలలు గడుస్తున్నా కొన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయడమేగాక, మొదటి బిల్లును తెచ్చుకొని పబ్బం గడుపుకుంటే మిగిలిన కాంట్రాక్టర్లు ఏటుపోయినా మాకు సంబంధం లేదనే యోచనలో ఉన్నట్లు సమాచారం. ప్రధానంగా రూ.130 కోట్లు రోడ్డు పనులకు సంబంధించిన కాంట్రాక్ట్ ఒక వ్యక్తికే రావడం గమనార్హం. అతని ద్వారానే బద్వేలులోని 35 వార్డులలో పనులు జరగాలి. రేపు బిల్లులు కూడా ఆ కాంట్రాక్టర్ పేరుతోనే వస్తాయని, అప్పుడు వారి ద్వారానే డబ్బులు తీసుకోవలసిన పరిస్థితి ఏర్పడుతుంది. అందుకని కొంత మంది కాంట్రాక్టర్లు వెనకడుగు వేస్తున్నట్లు సమాచారం. మరి కొందరు మాత్రం వేగంగా పనులు చేసి బిల్లులు తెచ్చుకునే యోచనలో ఉన్నట్లు తెలుస్తుంది. ఇదిలా ఉంటే వైసీపీకి కంచుకోటగా ఉన్న 1వ వార్డులో మాత్రం ఇంత వరకూ ఒక్క రూపాయ కూడా పనులు చేసిన దాఖలాలు లేవు. అన్ని వార్డుల్లో 90 శాతం పనులు పూర్తయ్యాయి. ఇప్పటి వరకూ మిద్దెలవారిపాలెం, అగ్రహారం వీధులలో రోడ్లు ప్రారంభం కాకపోవడంతో అక్కడి ప్రజలు మండి పడుతున్నారు. అవసరమైన నిరసన తెలుపుతామంటున్నారు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు 35 వార్డులను సమానంగా చూసి అన్ని ప్రాంతాల్లో రోడ్లు వేయాలని కోరుతున్నారు.

దయనీయంగా ఉన్న అగ్రహారంలోని రహదారి, నివాసాలు లేని ప్రాంతంలో సీసీ రోడ్లు వేస్తున్న దృశ్యం

ఇంటి పన్నుల్లో ఉన్న శ్రద్ధ అభివృద్ధిలో శూన్యం:

ఇంటి పన్నులు కట్టాలని ఇంటి చుట్టూ తిరిగే అధికారులకు, సిబ్బందికి మా వీధిలో రోడ్లు లేవనే విషయాలు గుర్తుకు రావా అని మండి పడ్డారు నాగేశ్వరరావు. మేము ఓట్లు వేయలేదా? ఇంత వరకూ అన్ని ప్రాంతాల్లో రోడ్లు వేశారు, కానీ మా వీధిలో మాత్రం రోడ్డు వేయడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారు. పాలకులు పట్టించుకోక పోవడం వల్లే ఇదంతా జరుగుతుందని, ముఖ్యంగా నివాసాలు లేని ప్రాంతాల్లో రోడ్లు ఉన్నాయి కానీ, నిరంతరాయంగా పనులు చేసుకొని జీవనం సాగించే వందలాది కుటుంబాల వద్ద రోడ్లు లేకపోవడం దురదృష్టకరం.

-నాగేశ్వరరావు, మిద్దెలవారిపాలెం :

సమగ్ర భూ సర్వే నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలి

అవసరం మేరకు సర్వే టీములు పెంచుకోవాలి : కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, ఆగస్టు 10 ప్రభాతవార్త :

సమగ్ర 'భూ సర్వే' పనులు నిర్దేశించిన గడువు లోపల పూర్తి చేయాలని ఇందులో నిర్లక్ష్యం చేయకూడదని జిల్లా కలెక్టర్ గిరీష పిఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని విసీ హాల్ నుంచి భూరికార్డుల స్వచ్ఛీకరణ, రీ సర్వే పై ఆర్డీవోలు, తాసిల్దార్‌లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ఓ సత్యనారాయణ, ల్యాండ్ అండ్ సర్వే ఏ.డి. జయరాజ్ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైఎస్సార్ జగనన్న శాశ్వత భూ హక్కు, భూ రక్ష పథకం (సమగ్ర సర్వే) కార్యాచరణ, అమలుపై ఆర్.డి.ఓ.లు, తహశీల్దార్ ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. రీ సర్వేపై అధికారులు నిర్లక్ష్యం చూపరాదని హెచ్చరించారు. అవసరం మేరకు సర్వేటీంలు పెంచుకొని గ్రౌండ్ వ్యాలీడేషన్, 13 నోటిఫికేషన్, ఓఆర్ఐ ప్రక్రియను నిర్ణీత సమయంలోపు పూర్తి చేయాలన్నారు. జిల్లాలోని అన్ని మండలాలలో వచ్చే మంగళవారం లోపల గ్రౌండ్ ట్రూథింగ్ పనులు పూర్తి చేయాలన్నారు. సమగ్ర సర్వే కారణంగా అన్ని భూ సమస్యలు పరిష్కార మవుతాయని అధికారులు గుర్తించాలన్నారు. కొన్నేళ్ల నుంచి పెండింగ్లో ఉన్న భూ సమస్యలకు రీ సర్వే ద్వారా పరిష్కారం లభిస్తుందన్నారు. ఈ సర్వేను పూర్తిచేయడం ద్వారా ఎంతో మంది రైతులు ప్రజలకు మేలు జరుగుతుందనే విషయాన్ని అధికారులందరూ గుర్తించుకొని బాధ్యతతో పని చేయాలన్నారు. సర్వే పనులపై ప్రతి రోజు ఆర్ డి వో లు, తాసిల్దార్ లు, మోనిటర్ చేస్తే తప్ప ప్రోగ్రెస్ రాదని హెచ్చరించారు. ప్రభుత్వం వివాదాలు లేని భూ రికార్డుల రూపకల్పనకు ఆధునిక పరిజ్ఞానంతో భూ సర్వే పనులను అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపడుతుందన్న విషయాన్ని ప్రతి ఒక్కరికి తెలిసేలా సర్వే పనులు పక్కాగా చేపట్టాలన్నారు. పెద్దమండ్యం మండలంలో గ్రౌండ్ ట్రూథింగ్ పనులు పూర్తయ్యాయని మిగతా మండలాలలో కూడా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. వచ్చే 20వ తేదీ నాటికి 13 నోటిఫికేషన్ పూర్తి చేయాలన్నారు. సమగ్ర సర్వే పనులు పూర్తయ్యే వరకు సర్వే అధికారులు, సిబ్బంది సెలవు దినాలలో కూడా పనిచేసి తమకు కేటాయించిన లక్ష్యాలు పూర్తి చేయాలన్నారు. ఇందులో మండల సర్వేయర్లు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని పనులు చేయాలన్నారు. ప్రతిరోజు సర్వే పనులలో పురోగతి కనిపించే విధంగా అధికారులు, సిబ్బంది పని చేయాలన్నారు. ఇందులో భాగంగా ఓఆర్ఐ (ఆర్థోరెక్టిఫైడ్ రాడార్ ఇమేజెస్) చిత్రాల ప్రక్రియ, డ్రోన్లు, రోవర్లు, అలాగే సర్వే రాళ్లు సమకూర్చుకోవడం వంటి ప్రతి అంశంలోనూ వేగం పెంచాలన్నారు.

పేదల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎమ్మెల్యే మేడా

నందలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

నందలూరు మండలం టంగుటూరు గ్రామ పంచాయతిలో గురువారం ప్రభుత్వం అమలు చేస్తున్న గడప గడపకు వైసిపి ప్రభుత్వ కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో రాజంపేట శాసనసభ్యులు మేడా మల్లికార్జునరెడ్డి, జిల్లా పరిషత్ చైర్మన్ ఆకేపాటి అమర్‌నాథ్‌రెడ్డి, ఎంపిపి మేడా విజయభాస్కర్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రాన్ని ప్రగతిపథంలో నడపడంతో పాటు సమాజంలోని ప్రతి పేదవానికి లబ్ది చేకూరేవిధంగా సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి విజయవంతంగా అమలు చేస్తున్నారన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడ ఏ సంక్షేమ పథకాన్ని నిలుపుదల చేయకుండా కొనసాగించారని, పథకాలను నేరుగా ప్రజల చెంతకు చేరవేస్తూ ఆదర్శ ముఖ్యమంత్రి సుపరిపాలన కొనసాగిస్తున్నారన్నారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను మూడేళ్ల కాలంలో 95 శాతం నెరవేర్చిన ఘనత సిఎం జగన్‌కు దక్కుతుందన్నారు. సమాజంలోని అన్నివర్గాల ప్రజలకు ప్రయోజనం చేకూర్చే విధంగా అభివృద్ధి సంక్షేమం పథకాలను ప్రవేశపెట్టారు. పథకాలను పారదర్శకంగా అర్హులైన ప్రతిఒక్కరికి అందజేశారు. గ్రామ పంచాయతిలోని సమస్యలను ప్రతిఒక్క ఇంటికి వెళ్లి అడిగి తెలుసుకొన్నారు. ఎమ్మెల్యే, జడ్‌పి ఛైర్మన్ టంగుటూరు పంచాయతిలోని ప్రతిఒక్క గడప గడపకు వెళ్లి ఆప్యాయంగా పలుకరిస్తూ జగనన్న సంక్షేమ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసుకొన్నారు. ప్రతివార్డు, ప్రతి ఇంటిలోని వైఎస్ ఆర్‌పార్టీకి చెందిన జగనన్న నవరత్నాల పేరుతో రూపొందించిన పథకాలు విద్య, వైద్యం, అమ్మఒడి, విద్యాదీవెన, రైతు భరోసా తదితర పథకాలు ఏదోక రూపాన ప్రతి ఇంటికి చేరుకొన్నాయన్నారు. ఈ పథకాలన్ని రూపొందించిన ఘనత వైఎస్ జగన్‌కే దక్కుతుందని ఎమ్మెల్యే అన్నారు. గ్రామంలోని మురుగునీటి సమస్య, విద్యుత్తుదీపాలు, మంచినీటి వసతిపై ప్రజలను అడిగి తెలుసుకొన్నారు. ఈ కార్యక్రమంలో టంగుటూరు గ్రామ సర్పంచ్, జడ్‌పి మెంబర్ గడికోట ఉషా సుబ్బారెడ్డి, వైఎస్ఆర్‌సిపి నాయకులు అమీర్, సుబ్బారెడ్డి, శ్రీధర్, నడివీధి సుధాకర్, మండల కోఆప్షన్ సభ్యులు కలీమ్, టంగుటూరు గ్రామస్థులు, వైఎస్ఆర్‌సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గ్రామాల్లో పర్యటిస్తున్న ఎమ్మెల్యే

మహోన్నత వ్యక్తి వి.వి.గిరి

ఘనంగా నివాళి అర్పించిన జిల్లా ఎస్పీ అన్బురాజన్

కడప క్రైం, ఆగస్టు 10, ప్రభాతవార్త:

మాజీ రాష్ట్రపతి వి.వి.గిరి దేశానికి విశిష్ట సేవలందించారని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ కొనియాడారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా వీవీ గిరి 128వ జయంతి కార్యక్రమాన్ని బుధవారం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ అన్బురాజన్ మాట్లాడుతూ నాడు అనిబిసెంట్ ప్రారంభించిన హోం రూల్ ఉద్యమంలో అనంతరం క్విట్ ఇండియా ఉద్యమంలో వీవీ గిరి కీలక పాత్ర పోషించారన్నారు. క్విట్ ఇండియా ఉద్యమంలో భాగంగా కార్మిక ఉద్యమాన్ని నడిపి జైలుకు వెళ్లారన్నారు. 1946లో ప్రకాశం పంతులు ప్రభుత్వంలో కార్మిక మంత్రిగా, అనంతరం శ్రీలంకలో భారత హైకమిషనర్‌గా పని చేశారన్నారు. ఉత్తరప్రదేశ్, కేరళ, మైసూరు రాష్ట్రాలకు గవర్నర్‌గా పని చేశారన్నారు. 1969లో దేశానికి రాష్ట్రపతిగా ఎంపికయ్యారన్నారు. బ్యాంకుల జాతీయీకరణలో వీవీ గిరి ప్రముఖ పాత్ర పోషించారని జిల్లా ఎస్పీ కేకేఎన్ అన్బురాజన్ తెలిఎపారు. వీవీ గిరిని స్ఫూర్తిగా తీసుకొని పోలీసుసిబ్బంది వీధుల్లో అంకిత భావంతో నిర్వర్తించి ప్రజల మన్ననలు ఆదుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఏఆర్ అదనపు ఎస్పీ మహేష్‌కుమార్, ఏఆర్‌డీఎస్పీ రమణయ్య, ఆర్ఐలు శ్రీనివాసులు, మహబూబ్ బాషా, సోమశేఖర్ నాయక్, ఆర్ఎస్సైలు, డీపీవో సిబ్బంది పాల్గొన్నారు.

ముంచుకొస్తున్న ముంపు జలాలు

అట్లూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

సోమశిల వెనుక జలాలు రోజు రోజుకూ ముంచుకొస్తుండడంతో సోమశిల ముంపు గ్రామాల ప్రజలతో పాటు వేమలూరు వంతెన పై రాకపోకలు సాగించే ప్రజలకు కూడా కలవరం పుట్టిస్తున్నాయి. వివరాలలోకి వెళితే సోమశిల వెనుక జలాలతో మండల పరిధిలోని 6 పంచాయతీలలోని 32 గ్రామాలు పూర్తిగా కనుమరుగై పోగా చింటువాండ్లపల్లి, ఆకుతోట పల్లి, చలంగారిపల్లి, ఈశ్వరబొట్లపల్లి, వరికుంట ఎస్సీ కాలనీ, వరికుంట గ్రామాలు సోమశిల ముంపు జాలాలు ఎగువ ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు పెన్నా నది ఉధృతంగా ప్రవహిస్తుండడంతో ముంపు జలాలు రోజు రోజుకు ముంచుకొస్తున్నాయి. దీంతో ఆయా గ్రామాల ప్రజలు నష్ట పరిహారం అందక గ్రామాలను ఖాళీ చేయలేక, ముంచుకొస్తున్న ముంపు జలాలతో భయాందోళనకు గురై కలవరపడుతున్నారు. ఇదిలా ఉంటే వేమలూరు దగ్గర సగిలేరు నదిపై ఉన్న లో లెవల్ వంతెన పై నీరు చేరుతుండడంతో మండల పరిధిలోని ముత్తుకూరు, వేమలూరు, కామసముద్రం, మాడపూరు, మన్యంవారిపల్లి, కమలకూరు పంచాయితీల పరిధిలోని గ్రామాలకు సంబంధించి సుమారు 30 గ్రామాల ప్రజలు మండల కేంద్రమైన అట్లూరుకు వెళ్ళాలంటే వేమలూరు దగ్గర ఉన్న లో లెవల్ వంతెన పై వెళ్ళాల్సి ఉంది. అయితే లో లెవల్ వంతెనపై దీంతో చేరడంతో రానున్న రెండు, మూడు రోజులలో పూర్తిగా రాకపోకలు నిలిచిపోనున్నాయి. ఈ పరిస్థితి 6 నెలలు పాటు ఇలాగే ఇబ్బందులు ఎదుర్కోవలసి వస్తుంది. గత టీడీపీ ప్రభుత్వం, ప్రస్తుత వైఎస్సార్ సీపీ ప్రభుత్వం హై లెవల్ వంతెన నిర్మించక పోవడంతో 6 పంచాయితీలలోని 30 గ్రామాల ప్రజలు 6 కిలోమీటర్లు దూరంలో ఉన్న మండల కేంద్రమైన అట్లూరుకు, జిల్లా కేంద్రమైన కడపకు, తిరుపతికి వెళ్ళాల్సి వస్తే కిలోమీటర్లు దూరం ప్రయాణించాల్సిన పరిస్థితి ఏర్పడుతుంది. ఈ మండల ప్రజల సమస్యలు ప్రభుత్వానికి పట్టడం లేదని, ఇకనైనా ప్రభుత్వం కళ్లు తెరిచి హై లెవల్ వంతెన నిర్మించి మండల ప్రజల బాగోగులు చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు. గతంలో బద్వేలులో నిర్వహించిన ముఖ్యమంత్రి సమావేశంలో ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వేమలూరు సగిలేరు లో లెవల్ వంతెనపై హై లెవల్ వంతెన నిర్మించేందుకు రూ.20 కోట్లు నిధులు మంజూరు చేస్తున్నామని స్వయంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వెల్లడించారు. ఆ మాట ఏమైందని ప్రజలు వాపోతున్నారు. ఇంత వరకూ హై లెవల్ వంతెన నిర్మాణ పనులు ఊసే లేకపోవడంతో మండల ప్రజలు ముఖ్యమంత్రి జగన్ మాటలు నీటి మూటలేనా అని ప్రశ్నిస్తున్నారు. సోమశిల వెనుక జలాలతో అట్లూరు మండల ప్రజలు పడుతున్న సమస్యలను ముఖ్యమంత్రి దృష్టికి స్థానిక నాయకులు తీసుకెళ్ళి గతంలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరుతున్నారు.

దేశానికి రాష్ట్రపతిగా కార్మిక ఉద్యమానికి వి.వి.గిరి సేవలు అప్పూరం : కలెక్టర్ గిరీష పిఎస్

రాయచోటి, ఆగస్టు 10 ప్రభాతవార్త :

మన దేశానికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేషమైన సేవలు చేసిన స్వాతంత్ర సమరయోధుడు వి.వి.గిరి మహనీయులు నేటి యువతకు ఆదర్శప్రాయులని కలెక్టర్ గిరీషా పిఎస్ అన్నారు. బుధవారం కలెక్టరేట్‌లో ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలలో భాగంగా దేశానికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేషమైన సేవలు చేసిన స్వాతంత్ర సమరయోధుడు వి.వి.గిరి జన్మదినం పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి జిల్లా కలెక్టర్ గిరీషా పిఎస్, జాయింట్ కలెక్టర్ తమీమ్ అన్సారియా, డిఆర్ ఓ సత్యనారాయణ పూలమాలవేసి నివాళులర్పించి వారిని ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మన దేశానికి రాష్ట్రపతిగా, కార్మిక ఉద్యమానికి విశేషమైన సేవలు చేసిన వి.వి.గిరిగా ప్రసిద్ధుడైన వరాహగిరి వేంకటగిరి (ఆగష్టు-10-1894) జన్మించారన్నారు. అప్పటి మద్రాసు ప్రెసిడెన్సీలోని గంజాం జిల్లాకు చెందిన బెర్హంపూర్ పట్టణములోని ఒక తెలుగు కుటుంబములో జన్మించాడు. 1913లో ఈయన యూనివర్శిటీ కళాశాల డబ్లిన్ లో న్యాయశాస్త్రం అభ్యసించడానికి వెళ్లాడు కానీ ఐర్లండ్‌లో సీన్‌ఫెన్ ఉద్యమములో పాల్గొని దేశ బహిష్కరణకు గురయ్యాడు. ఈ ఉద్యమకాలములోనే ఈయనకు ఈమెన్ డి వలేరా, మైఖెల్ కోలిన్స్, పాట్రిక్ పియర్సె, డెస్మండ్ ఫిట్జెరాల్డ్, ఈయోన్ మెక్‌నీల్, జేమ్స్ కాన్నలీ తదితరులతో సన్నిహితము యేర్పడినది. భారతదేశము తిరిగివచ్చిన తర్వాత క్రియాశీలముగా కార్మిక ఉద్యమములో పాల్గొన్నారన్నారు. ఆజాదీ కా అమృత్ మహోత్సవ్ ఉత్సవాలలో భాగంగా ఆయన జన్మదిన వేడుకలు నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ఎంతో మంది మహనీయుల త్యాగాల ఫలితమే నేడు మనం అనుభవిస్తున్న స్వేచ్ఛా భారతం అన్నారు. వేషం-భాష వేరైనా, కులం-మతం వేరైనా మనమంతా భారతీయులం అనే భావనను ప్రతి ఒక్కరం, ముఖ్యంగా యువతరం మనసుల్లో నింపుకోవాలన్నారు. ఈ పోరాటంలో ప్రాణాలు అర్పించిన వారు కొందరైతే, సర్వ శక్తులు ఒడ్డి పోరాడిన వారు మరికొందరు, తమ ఆస్తులను సైతం పణంగా పెట్టి స్వరాజ్య కాంక్షను బలంగా ఎలుగెత్తి చాటిన వారు ఇంకొందరు. ఒక్క సారి మనసం చేసుకుంటే కొందరు జాతీయ నాయకులే మనకు జ్ఞప్తికి వస్తారు. వీళ్ళ పాత్ర గొప్పదని చెప్పడంలో ఎలాంటి సందేహం లేదు. అయితే స్వాతంత్ర్య ఉద్యమానికి ఆయా ప్రాంతాల్లో ప్రాచుర్యం కల్పించిన ఇతర దేశభక్తుల ఘనతను గుర్తు పెట్టుకోవలసిన అవసరం ఉంది. వారి శౌర్యం, త్యాగం ప్రతి పౌరుడు తెలుసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ సత్యనారాయణ, కలెక్టరేట్ ఏఓ బాలకృష్ణ, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

కరెంటు లేదు.. నీళ్లు రావు.. ఇల్లు కట్టేదెలా?

- సమస్యల వలయంగా జమ్మలమడుగు జగనన్న కాలనీ - ఇళ్ల నిర్మాణాలు మొదలెట్టి సంవత్సరం దాటిన వైనం

- కరెంటు లేక, నీళ్లు మోసుకోలేక మహిళల ఇబ్బంది- అధికారులు స్పందించాలని లబ్ధిదారుల వేడుకోలు..

జమ్మలమడుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

జమ్మలమడుగు శివారులో అంబవరం సమీపాన నిర్మితమవుతున్న జగనన్న కాలనీ సమస్యల వలయంగా మారింది. ఇక్కడ ఇళ్ల నిర్మాణాలు మొదలై ఏడాది కాలం గడిచినా కాలనీలో కనీస మౌలిక సదుపాయాలు కూడా కల్పించలేకపోయారు. ఘనత వహించిన అధికారులు. కాలనీలో కరెంటు లేక.. కుళాయిలకు నీళ్లు రాక.. ఇళ్ల నిర్మాణంలో లబ్ధిదారుల అవస్థలు అన్నీ ఇన్నీ కావు.. జగనన్న కాలనీ నిర్మాణంలో జమ్మలమడుగు జిల్లాలనే ప్రథమ స్థానంలో ఉంది. సమయానికి బిల్లులు మంజూరు అవుతుండడంతో లబ్ధిదారులు సైతం వేగంగా నిర్మాణాలు చేపడుతున్నారు. అయినప్పటికీ మౌలిక సదుపాయాల కొరత ఇక్కడి లబ్ధిదారులకు నిర్మాణ వ్యయాన్ని మరింత పెంచుతోంది.

నిర్మాణంలో నీరు, విద్యుత్తే ప్రధానం..

ఇంటిని నిర్మించుకోవాలంటే నీరు ఖచ్చితంగా అందుబాటులో ఉండాలి. సిమెంటు కలుపుకోవడం మొదలు క్యూరింగ్ చేసుకోవడం వరకు నీరు లేనిదే పని జరగదు. అయితే కాలనీ, ఊరి వెలుపల నిర్మితమవుతుండడంతో ఇక్కడ నీటి సౌకర్యం సరిగా లేదు. నీటి సరఫరా కోసం అధికారులు 7 మోటార్లు ఏర్పాటు చేస్తే అందులో 3 మాత్రమే పని చేస్తున్నాయని మొత్తం కాలనీలో పాతిక భాగం అవసరాలను కూడా తీర్చలేక పోతున్నాయి. ఇప్పటి వరకు కాలనీలో విద్యుత్తు లైనే లాగలేదు. కడ్డీలు కట్ చేసుకోవాలన్నారు. స్లాబ్ పైకి నీటిని చేర్చాలన్నా విద్యుత్తు తప్పనిసరి. కానీ ఆ శాఖ మాత్రం ఇంత వరకు ఆ పనే మొదలు పెట్టలేదు. కాలనీకి విద్యుత్తు సరఫరా లేకపోవడంతో ప్రతి చిన్న పనికి పట్టణానికి రావాల్సిన దుస్థితి ఏర్పడిందని లబ్ధిదారులు వాపోతున్నారు.

జిల్లాలోనే జమ్మలమడుగు ప్రథమ స్థానం

జమ్మలమడుగు జగనన్న కాలనీలో ఇల్లు కావాలని మొత్తం 3వేల మంది దరఖాస్తులు చేసుకోగా అందులో 2767 మందికి ఇళ్ల స్థలాలు మంజూరయ్యాయి. వాటిలో 2319 మందికి ఇల్లు మంజూరయ్యాయి. వీటిలో 4 ఇళ్ల అన్ని వసతులతో చేరడానికి సిద్ధంగా తయారయ్యాయి. 58 ఇళ్లకు స్లాబులు పూర్తి కాగా 98 ఇళ్ల గోడల వరకు వచ్చాయి. మరో 870 మంది లబ్ధిదారులు బేస్‌మెంట్ పూర్తి చేసుకోగా 1288 మంది పునాదుల కొరకు గుంతలు మాత్రమే తీసుకున్నారు. వాస్తవానికి 2020 డిసెంబరు 25వ తేదీన ఇక్కడ జగనన్న కాలనీకి శంకుస్థాపన చేశారు. లబ్ధిదారులు సైతం శరవేగంగా నిర్మాణ పనులు చేసుకుంటుండడంతో జమ్మలమడుగు జగనన్న కాలనీ జిల్లాలోనే ప్రథమ స్థానంలో నిలిచింది. కరెంటు నీటి కొరతతో ఇళ్ల నిర్మాణం మరింత ఆలస్యం కాకుండా కాలనీకి వీలైనంత త్వరగా మౌలిక సౌకర్యాలను కల్పించాలని లబ్ధిదారులు కోరుతున్నారు.

ఇంకా విద్యుత్తు లైనే లాగలేదు..

నిర్మాణంలో ఉన్న ఇంటికి కరెంటు సరఫరా లేకపోతే చిన్న పని కూడా సకాలంలో జరగడం లేదు. కడ్డీలు కట్ చేసుకోవాలన్నా, టౌన్‌కు వెళ్లాల్సి వస్తోంది. స్లాబ్‌ను క్యూరింగ్ చేసుకోవాలంటే బిందెలతో ఇంటిపైకి నీటిని మోసుకోలేకున్నాం. వీలైనంత త్వరగా ఇళ్లకు విద్యుత్తు సరఫరా ఇవ్వాలి.

నీటి కోసం తప్పని తిప్పలు

ఇంటి నిర్మానం లో నీటి కోసం తీవ్ర ఇబ్బంది పడుతు న్నాం. కుళాయిలకు నీరు రావడం లేదు. చాలా దూరం నుంచి బ

ఖాజీపేట పిహెచ్‌సిలో కుష్ఠు వ్యాధిపై అవగాహన

మైదుకూరు, ఆగస్టు 10

ప్రభాతవార్త :

ఖాజీపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రావులపల్లె సచివాలయం పరిధిలో రావులపల్లె గ్రామంలో, డిస బిలిటీ ప్రివెన్షన్ మెడికల్ రెహబిలిటేషన్(డిపిఎంఆర్) క్యాంపులో కుష్ఠువ్యాధి గ్రస్తులకు సూచనలు, సలహాలు ఇచ్చి పరిశీలిస్తున్న మండల ఆరోగ్య విస్తరణ అధికారి మాచనూరు రాఘవయ్య.ఈ సందర్భంగా మాట్లాడుతూ మండల ప్రజలు కుష్ఠు వ్యాధిపై అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు. కుష్ఠు వ్యాధి లక్షణాలు చర్మంపై పాలిపోయిన లేక రాగి రంగులో పొడలు, మచ్చలు, మచ్చలపై స్పర్శ జ్ఞానం పూర్తిగా లేకపోవడం, ఈ వ్యాధి సంబంధిత మచ్చలపై చమట పట్టదు వెంట్రుకలు పూర్తిగా లేక పాక్షికంగా రాలిపోవుట ముఖంపై నూనె రాసినట్లు నిగ నిగ లాడుట, చర్మంపై మచ్చలు లేకున్నా కొందరికి కాళ్ళు చేతులపై స్పర్శ లోపించుట తదితర లక్షణాలు కలిగి ఉంటారన్నారు. దీనికి కుష్ఠు వ్యాధి బహుళ ఔషదచికిత్స ద్వారా పూర్తిగా నయమౌతుందన్నారు ఈ వ్యాధి యండి టి, తో 6 నెలలనుండి ఒక సంవత్సరము వరకు చికిత్స తీసుకుంటే పూర్తిగా నయం అవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సునీల్ కుమార్, ఆశా కార్యకర్త ఎలీసమ్మ, అంగన్వాడీ ఆయా ప్రమీలలు తదితరులు పాల్గొన్నారు.

ఆసుపత్రి అభివృద్ధి కమిటీ ఎన్నిక

చాపాడు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

చాపాడు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర అభివృద్ధి సలహా మండలి కమిటీ ఎన్నిక బుధవారము నిర్వహించారు. ఇందులో చైర్మన్ గా చాపాడు మండల అధ్యక్షులు . టీ. లక్ష్మయ్య. కార్యదర్శిగా వైద్యులు డాక్టర్ రాజేష్ కుమార్. మెంబర్లుగాఎంపీడీవో శ్రీధర్ నాయుడు. తహసిల్దార్ యామిని. సర్పంచ్ మహబూబ్ బి. ఎంపీటీసీ రేష్మలు ఉన్నారు. అనంతరం చైర్మన్ లక్ష్మయ్యను పూలమాల శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థ ద్వారా విప్లవాత్మక మార్పులు

ఎమ్మెల్యే రఘురామిరెడ్డి

చాపాడు, ఆగస్టు 10 ప్రభాతవార్త :

సచివాలయ వ్యవస్థ ద్వారా విప్లవాత్మక మార్పులు చోటుచేసుకుంటున్నాయని మైదుకూరు శాసన సభ్యులు ఎస్.రఘురామి రెడ్డి తెలిపారు. మండలంలోని పల్లవోలు గ్రామంలో సచివాలయ పరిధిలోని విలేజ్ హెల్త్ క్లినిక్ నుబుధవారం ప్రారంభోత్సవం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైద్య రంగానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పెద్దపీట వేస్తున్నారని తెలిపారు. ఇందులో భాగంగా ప్రతి విలేజ్ క్లినిక్ పర్యవేక్షణకు ఎంఎల్ హెచ్ పిని ఏర్పాటు చేసి. వైద్య పరికరాలను అందుబాటులో ఉంచి. సిబ్బంది 24 గంటలు అందుబాటులో ఉండేందుకు నివాస గృహాన్ని ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అదేవిధంగా వీటి కో సం పదమూడు వందల మందిని సిబ్బంది నియమించేందుకు ప్రభుత్వం చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. సచివాలయాల సమస్యలను పరిష్కరించేందుకు 20 లక్షల రూపాయల నిధులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరికి సంక్షేమ పథకాలు అందుతున్నాయని అన్నారు. ప్రతి ఒక రైతు ఈ క్రాప్ బుకింగ్ చేసుకోవాలని రైతులను కోరారు. రైతు భరోసా కేంద్రాల ద్వారా ఎరువులు పురుగు మందులు విత్తనాలు రైతులకు అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు పంట నష్టపరిహారం కింద చాపాడు మండలానికి 20 కోట్లు రైతుల ఖాతాల్లో జమ అయినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈయన వెంట మండల అధ్యక్షులు లక్ష్మయ్య. ఉప మండల అధ్యక్షురాలు.ఎన్. సుందరమ్మ.మండల వైకాపా కన్వీనర్ రాజశేఖర్ రెడ్డి.పల్లవోలు వైకాపా నాయకులు ప్రసాద్, రమణయ్య పాల్గొన్నారు.

సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టండి

ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి

ప్రొద్దుటూరు, ఆగస్టు 10

ప్రభాతవార్త :

రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలతో ప్రజల ఆర్థిక స్థితిగతులను మార్చిన సంక్షేమ ప్రభుత్వాన్ని ఆదరించాలని ఎమ్మెల్యే రాచమల్లు శివప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం స్థానిక 21వ వార్డులో కౌన్సిలర్ కొప్పూరు స్వాతి వైసిపి ఇన్చార్జ్ కొప్పూరు కృష్ణ చైతన్య రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు ఈ సందర్భంగా వార్డు ప్రజలు గులాబీ పూలతో ఆయనకు ఘన స్వాగతం పలికారు ఈ సందర్భంగా ప్రతి ఇంటికి తిరిగి వారి సమస్యలు సంక్షేమ పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు సాంకేతిక కారణాలవల్ల పథకాలకు అర్హులైన లబ్ధి పొందని వారు ఉంటే తమ దృష్టికి తెస్తే పరిష్కారం చేస్తామన్నారు. వార్డులో మంచినీటి వసతి తదితర మౌలిక సదుపాయాలు పారిశుద్ధ్య వ్యవస్థ పై ఆరా తీశారు. రాష్ట్ర ప్రజల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిన రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి సంక్షేమ ప్రభుత్వానికి పట్టం కట్టాలని విజ్ఞప్తి చేశారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్పర్సన్ వేములపల్లి లక్ష్మీదేవి నాగరాజు వైస్ చైర్మన్ పాతకోట బంగారు మునిరెడ్డి మండల అధ్యక్షులు సానబోయిన శేఖర్ యాదవ్ వైసీపీ నాయకులు కొప్పూరు రమేష్ రెడ్డి పోరెడ్డి నరసింహారెడ్డి కౌన్సిలర్లు వరికూటి ఓబులరెడ్డి వడ్ల ఖళీలుల్లా ఇర్ఫాన్ భాష మైనార్టీ నాయకులు షేక్ నూరి వడ్ల దాదా పీర్ పాలగిరి ఖాజా బేపారి జాకీర్ పగిడాల దస్తగిరి రాయపు రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పేదలకు విద్యను దూరం చేస్తే సహించం

యూటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం

- యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్

బద్వేలు అర్బన్, ఆగస్టు 10

ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పేదలకు విద్యను దూరం చేయాలని చూస్తే సహించేది లేదని యూటిఎఫ్ జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం యుటిఎఫ్ 49వ ఆవిర్భావ దినోత్సవం పురస్కరించుకొని స్థానిక జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాల యందు యుటిఎఫ్ పతాకాన్ని జిల్లా అధ్యక్షులు మాదన విజయకుమార్, జాతీయ పతాకాన్ని జిల్లా గౌరవ అధ్యక్షులు ఎస్.ఓబుల్ రెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చెన్నుపాటి లక్ష్మయ్య, అప్పారి వెంకటస్వామి, దాచూరి రామిరెడ్డి వంటి ఆదర్శ ఉపాధ్యాయ నేతల ఆధ్వర్యంలో 1974 ఆగస్టు 10వ తేదీన యూటిఎఫ్ ఆవిర్భవించిందని, నాటి నుండి ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కొరకు, హక్కుల సాధన కొరకు, విద్యా రంగ పరిరక్షణ కొరకు ఎనలేని కృషి చేస్తుందన్నారు. 1982 సంవత్సరంలో ఒక్క రోజు సమ్మె ద్వారా రీ గ్రూపింగ్ స్కేల్స్ విధానాన్ని సాధించడంలోను, 398 రూపాయలు స్పెషల్ టీచర్ సర్వీస్‌ను రెగ్యులర్ చేయడంలోను రాజకీయ నాయకుల దయాదాక్షిణ్యాల మీద ఆధారపడి జరుగుతున్న బదిలీల విధానాన్ని, కౌన్సిలింగ్ విధానంలోకి మార్పు చేయడం అప్రెంటీస్ విధానం రద్దు చేయడంలోను యుటిఎఫ్ నిర్వహించిన పాత్ర మరువలేనిదన్నారు. ఎన్నో పోరాటాల ద్వారా, త్యాగాల ద్వారా సాధించుకున్న సౌకర్యాలు, హక్కులు నేటి పాలకుల విధానాల వల్ల కనుమరుగవుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విద్య మార్కెట్‌లో సరుకుగా మారి విద్య ప్రైవేటీకరణ, కార్పోరేటీకరణ చెంది పేద ప్రజలకు అందని ద్రాక్షగా మారిందన్నారు. ఉద్యోగ, ఉపాధ్యాయులకు ఇచ్చిన హామీలను అమలుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో భవిష్యత్తులో యుటిఎఫ్ ఉద్యమబాట పట్టక తప్పదని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ జిల్లా ఆడిట్ కమిటీ సభ్యులు ఎస్.శశిధర్ కుమార్, బద్వేలు మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు టి.శివ ప్రసాద్, బి.వి.శ్రీనివాసులు రెడ్డి, ట్రెజరర్ గుర్రయ్య, గోపవరం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు వీరదాసరి క్రిష్టఫర్, కంచిరెడ్డి, ట్రెజరర్ రామచంద్రయ్య, జిల్లా కౌన్సిల్ సభ్యులు మస్తాన్ వల్లి, దేవానందం, కొండయ్య, దస్తగిరి, చెన్నయ్య, లాజరయ్య, థామస్, ఫ్రాన్సిస్ బాబు, దస్తగిరి పాల్గొన్నారు.

ఘనంగా శ్రీపెద్దమ్మతల్లి గ్రామోత్సవం

- పూజల్లో పాల్గొన్న భూపేష్‌రెడ్డి

జమ్మలమడుగు, ఆగస్టు 10,

ప్రభాతవార్త:

పెద్దముడియం మండలంలోని నెమల్లదిన్నె గ్రామంలో బుధవారం పెద్దమ్మ తల్లి మొదటి వార్షికోత్సవం సందర్భంగా జమ్మలమడుగు తెదేపా నియోజకవర్గ ఇన్‌ఛార్జి దేవగుడి భూపేష్‌రెడ్డి పెద్దమ్మ తల్లిని దర్శించుకున్నారు. అనంతరం బండలాగుడు పోటీలను ప్రారంభించారు. గ్రామ ప్రజలకు భూపేష్‌రెడ్డికి ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో జమ్మలమడుగు మండల తెదేపా అధ్యక్షులు నాగేశ్వర్‌రెడ్డి, నవనీశ్వర్‌రెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఉల్లయ్య, చిన్నపురెడ్డి, వెంకట సుబ్బారెడ్డి, కర్ణాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి, వెంకటేశ్వరరెడ్డి, ఎలీషా, రవీంద్రారెడ్డి, ఫకృద్దీన్, శివరామిరెడ్డి, హర్షవర్ధన్‌రెడ్డి, పృద్వీనాథ్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, శ్రీనివాసరెడ్డి, మౌలాలి, దేవదాసు, షడ్రక్, ఖాసీం, శ్రీరాములు, మండల తెదేపా నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, దేవగుడి అభిమానులు పాల్గొన్నారు.

నల్ల జెండాలతో ఎమ్మార్పీఎస్ నిరసన ర్యాలీ

జమ్మలమడుగు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ఎస్సీ వర్గీకరణ పట్ల కేంద్రం నిర్లక్ష్య వైఖరిని నిరసిస్తూ మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ మరియు ఎంఎస్‌పీ మరియు అనుబంధ సంఘాల ఆధ్వర్యంలో నల్ల జెండాలు, నల్ల పట్టీలు, నల్ల కండువాలు ధరించి జమ్మలమడుగు డా.బాబు జగ్జీవన్‌రామ్ విగ్రహం నుంచి డా.బీఆర్ అంబేద్కర్ విగ్రహం వరకు కేంద్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ మోదీ డౌన్ డౌన్ అంటూ నిరసన ర్యాలీని నిర్వహించారు. అనంతరం తహసీల్దారు కార్యాలయం చేరుకొని ఎమ్మార్వోకు వినతిపత్రం సమర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అధికారంలోకి వస్తే వంద రోజుల్లో ఎస్సీ వర్గీకరణ చేస్తామని హామీ ఇచ్చి మాదిగలను నమ్మించి మోసం చేసిన బీజేపీకి రాబోయే ఎన్నికల్లో గట్టి బుద్ధి చెబుతామని హెచ్చరించారు. ఇప్పటికైనా మాదిగల చిరకాల స్వప్నం అయిన ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు మహాజన సోషలిస్టు పార్టీ రాష్ట్ర నాయకులు చిన్నయ్య, జిల్లా నాయకులు సుబ్బగాళ్ల నరసింహులు, నియోజకవర్గ ఇన్‌ఛార్జి చంద్రకుమార్, ఎమ్మార్పీఎస్ జిల్లా కోకన్వీనర్ రామిగాళ్ల శ్రీనివాసులు, జమ్మలమడుగు మండల అధ్యక్షులు పుల్లన్న, మైలవరం మండలం అధ్యక్షులు నాగన్న, నాగరాజు, పెద్దముడియం మండల అధ్యక్షులు బ్రహ్మయ్య, ఓబయ్య, బొంతల ఓబులేసు, గురుశేఖర్, కోలా రాముడు, మబ్బు గురునాథ్, నాగేంద్ర, సుబ్బరాయుడు, శంకర్, పుల్లయ్య, ఓబన్న, చంద్ర, మారన్న, మల్లేష్, నాగేంద్ర, పెద్ద బ్రహ్మం, సుబ్బారావు, శ్రీకాంత్, పి.పుల్లయ్య, రామాంజనేయులు, చిరంజీవి, వెంకట రాముడు తదితరులు పాల్గొన్నారు.

దివ్యాంగులను ఇబ్బందులకు గురిచేయడం సరైంది కాదు..

- ఏపీ రాష్ట్ర వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు మహేంద్ర

కడప కార్పొరేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:

దివ్యాంగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించేందుకు వీలుగా వెలువడిన ప్రకటనతో జిల్లాలోని అర్హులైన దివ్యాంగులు ఆనందం వ్యక్తం చేస్తున్నప్పటికీ, దరఖాస్తులు తీసుకోవడానికి జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చే వారు పలు ఇబ్బందులకు గురవుతున్నారని ఏపీ రాష్ట్ర వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు మహేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని సంబంధిత దివ్యాంగులు ఏడీ కార్యాలయం వద్ద దివ్యాంగుల ఇబ్బందులపై వికలాంగుల సేవా సమితి అధ్యక్షులు మహేంద్ర ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు బుధవారం కలెక్టరేట్‌లోని సంబంధిత దివ్యాంగులు ఏడీ కార్యాలయం వద్ద దివ్యాంగుల ఇబ్బందులను ఆయన మీడియా దృష్టికి తీసుకొచ్చారు. ఉద్యోగం వస్తుందనే ఆశతో దివ్యాంగులు వారి అర్హత తాలూకు సర్టిఫికెట్లతో ఏడీ కార్యాలయానికి రావడం జరిగిందన్నారు. ఒకటుండి, మరోకటి లేకపోవడంతో వారు తీవ్ర అసహనానికి గురయ్యారని ఆవేదన వ్యక్తం చేశారు. అర్హతకు సంబంధించిన పత్రాలలో కొన్ని మరిచిపోయి కడపకు వచ్చిన దివ్యాంగులు తిరిగి వాటిని తీసుకు రావడానికి వారి వారి ఊర్లకు వెళ్లాల్సి రావడంతో కొంత మనోవేదనకు గురవుతున్నారన్నారు. పైపెచ్చు దివ్యాంగుల ఈడీ కార్యాలయంలో అవగాహన లేని దివ్యాంగులకు సంబంధిత కార్యాలయం సిబ్బంది సరైన రీతిగా సమాధానం చెప్పడం లేదన్నారు. దీంతో దివ్యాంగులు మరింత నిరాశకు గురి కాబడుతున్నారన్నారు. ముఖ్యంగా శరీరంలోని అన్ని అవయవాలు సక్రమంగా ఉన్న వారే మతి మరుపుతో ఉంటారని, అలాంటిది దివ్యాంగులకు ఇంకాస్తగా మతి మరుపు సహజమన్నారు. కావునా అధికారులు, సిబ్బంది పెద్ద మనుసుతో వారికి సమాధానం చెప్పి ఫలానా సర్టిఫికెట్లు అవసరమని చెప్పాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గాలి సావిత్రి, ఆర్.మల్లేశ్వరి, బి.మఠం రాయుడు, పలువురు దివ్యాంగులు పాల్గొన్నారు.

స్వతంత్ర సమరయోధుల శిలాఫలకం గౌరవాన్ని కాపాడండి

రాయచోటి, ఆగస్టు 10 ప్రభాతవార్త :

భారత దేశానికి స్వాతంత్ర్యం సిద్ధించి 25 సంవత్సరాలు పూర్తి చేసుకున్న సందర్భంగా స్వతంత్ర సమరయోధుల గౌరవార్థం ఏర్పాటు చేసిన శిలాఫలకం రాయచోటి మండలం అభివృద్ధి కార్యాలయం ఆవరణలో చెట్లపొదల్లో,మట్టితో పూడుకపోయిన చోటు నుండి గౌరవప్రదమైన స్థానంలోనికి చేర్చి పవిత్రతను కాపాడేందుకు కలెక్టర్, రాయచోటి శాసనసభ్యులు గడికోట శ్రీకాంత్ రెడ్డిలు ప్రత్యేక చొరవతీసుకోవాలని రాయచోటి మండల లీగల్ సర్వీసెస్ అథారిటీ కమిటీ మాజీ సభ్యులు యర్రపురెడ్డి విశ్వనాథరెడ్డి ఒక ప్రకటన ద్వారా విజ్ఞప్తి చేశారు. ఈ శిలాఫలకం నందు రాయచోటి ప్రాంతంలోని స్వతంత్ర సమరయోధులైన, రాయచోటి మొట్టమొదటి శాసనసభ్యులైన యర్రపురెడ్డి ఆదినారాయణ రెడ్డి, స్వతంత్ర సమరయోధులు గడియారం వెంకటసుబ్బయ్య,గంధ్రయుడు, టి.చంద్రశేఖరరెడ్డి, తదితరులు పేర్లు,దేశభక్తి ప్రేరణ, స్ఫూర్తి రగిలించే వ్యాఖ్యలు చెక్కి మొదట 1972-73 సంవత్సరంలో రాయచోటి తాలూకా కార్యాలయం ఎదుట దిమ్మెకటి కట్టి అందులో శిలా ఫలకాన్ని సుందరంగా గౌరవప్రదమైన రీతిలో అమర్చబడిందని ఆయన తెలిపారు. అయితే ఇదే శిలా ఫలకం మట్టితో పూడుకపోయిన స్థితిలో,గడ్డిచేట్లపొదల్లో అక్షరాలు పూర్తిగా కనపడని విధంగా ఉందని తెలిపారు. నేటి యువతరానికి దేశభక్తి ,దేశం మీద ప్రేమ పేరిటే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

జగనన్న నవరత్నాలే ఉత్తమ పాలకు నిదర్శనం

గాలివీడు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ప్రజా సంక్షేమ పథకాలును అమలుచేయడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్ దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నారని ఎమ్మెల్యే శ్రీకాంత్ రెడ్డి పేర్కొన్నారు. బుధవారం గాలివీడు మండలంలోని గోరాన్ చెరువు గ్రామంలోని కుమ్మరపల్లె, గాలి వీడు గేట్, నాలుగు రోడ్ల కూడలి,కొనంపేట రోడ్డు, తహసీల్దార్ కార్యాలయ ప్రాంతాలు, రామాలయం, రాయలసీమ స్కూల్ ప్రాంతాలు, ఆవుల శెట్టివారిపల్లె లలో స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులుతో కలసి శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గోరాన్ చెరువు గ్రామంలోని కుమ్మర పల్లెలో తొలుత ఆంజనేయ స్వామి ఆలయంలో శ్రీకాంత్ రెడ్డి పూజలు నిర్వహించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. శ్రీకాంత్ రెడ్డి గడప గడపకు వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలును వివరించి ప్రజా సమస్యలపై ఆరా తీశారు. మూడేళ్ళ పాలనలో ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాల కరపత్రాలను అందచేశారు. గ్రామ సచివాలయాల ద్వారా పారదర్శకంగా, అవినీతి లేనివిధంగా పథకాలును అందిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ జల్లా సుదర్శన్ రెడ్డి, వైస్ ఎంపిపి మిట్టపల్లె యధూభూషన్ రెడ్డి,మార్కెట్ కమిటీ వైస్ ఛైర్మన్ నాగభూషన్ రెడ్డి, మైనార్టీ నాయకులు ఎస్.కె (ఖాదర్ మోద్దీన్) ఎంపిడిఓ శేఖర్ నాయక్, సర్పంచ్ లు ఉమాపతి రెడ్డి, కేశవ రెడ్డి, దీప్తి, ఎంపీటీసీ లు శ్రీనివాసులు, అమానుల్లా,చిన్న రెడ్డి,ఉప సర్పంచ్ అంజలి,మాజీ ఎంపీటీసీ దాసరి చిన్న రెడ్డి, , శివ గంగి రెడ్డి, శివా రెడ్డి,వెంకటాద్రి, బ్రహ్మానందరెడ్డి, శివారెడ్డి వెంకటాద్రి,శివగంగి రెడ్డి, సుబ్రహ్మణ్యం రాజు,దివాకర్, చెంగల రాజు, సుబ్బారెడ్డి, కరుణాకర్ రెడ్డి, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చెట్లు కోసుకో - సొమ్ము చేసుకో

11కె.వి. విద్యుత్‌లైన్ పేరుతో చెట్లు నరికివేత

అడ్డుకున్న గ్రామస్తులు

సంబేపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త:

వృక్షో రక్షతి రక్షితః అన్నారు పెద్దలు చెట్లను పెంచితే అవి మనకు ఆరోగ్యాన్ని ఇస్తాయి ప్రపంచీకరణలో భాగంగా రోజు రోజుకు పెరిగిపోతున్న కాలుష్యాన్ని అరికట్టాలంటే ప్రతి ఒక్కరు మొక్కలు నాటాలన్న సంకల్పంతో ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలను చేపడుతుంటే కొంతమంది కాంట్రాక్టర్లు రహదారి ఆనుకుని ఉన్న చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు. 11 కె.వి విద్యుత్ లైన్ పేరుతో పర్మిషన్ ఉందంటూ సంవత్సరాలు తరబడిన పెరిగినచెట్ల నరికి అమ్ముకుంటున్న వైనం సంబేపల్లి మండలంలో చోటుచేసుకుంది. ఆళోకుడు కాలము నుండి రోడ్డుకిరు వైపులా చెట్లు నాటి పాదచారుల సేద తీర్చేందుకు చెట్లు దోహదపడేవి. ప్రస్తుతం ఉపాధి హామీ పథకం కింద అవెన్యూ ప్లాంటేషన్ పేరుతో మొక్కల నాటుతుంటే మన కాంట్రాక్టర్లు అధికారుల చొరవతో పెరిగిన చెట్లను నరికి సొమ్ము చేసుకుంటున్నారు . గ్రామస్తులు అడ్డుకోవడంతో తిరిగివెళ్లిపోయారు ప్రస్తుతం కర్నూలు చిత్తూరు జాతీయ రహదారి అనుకొని దేవపట్ల నుండి దేవపట్ల విద్యుత్ సబ్స్టేషన్ వరకు 11కె.వి విద్యుత్ లైన్ పనులు మంజూరు అయ్యాయి. ఈ పనులను చేపట్టేందుకు గుతేదారులకు ఇచ్చారు. జాతీయ రహదారి అనుకుని ఉన్న చెట్ల కొమ్మలు మాత్రమే తొలగించి లైన్ లాగాల్సి ఉండగా చెట్లు పూర్తిగా కొట్టేసి మొద్దులు మార్కెట్లో అమ్మేశారు ఎటువంటి పర్మిషన్ లేకపోయినా చెట్లు నరకడంతో రోడ్డువార బిడికి గ్రామస్తులు అడ్డుకున్నారు. గ్రామస్తులు అడ్డుకోవడంతో చెట్లు నరకకుండా వదిలేసి వెళ్లిపోయారు. ఈ విషయంపై ఎన్.హెచ్. జే ఈ రఘునాధను వివరణ కోరగా తాను కొమ్మలు మాత్రమే తొలగించి లైన్ లాగాలని తెలిపినట్లు తెలియజేశారు మొదలు నరకడం తప్పన్నారు. అటవీ శాఖ అధికారుల పర్మిషన్ కూడా తీసుకోవాలన్నారు. చెట్లు నరికిన వారిపై చట్ట పరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

నిస్వార్థ ప్రజా సేవకు మారుపేరు లయన్స్ క్లబ్

రాయచోటి, ఆగస్టు 10, ప్రభాతవార్త:

నిస్వార్థ ప్రజా సేవకు మారుపేరు లయన్స్ క్లబ్ అని అధ్యక్షుడు షేక్ మహమ్మద్ అన్నారు. బుధవారం రాయచోటి పట్టణంలోని భవిత కేంద్రంలోని అంగవైకల్యం కలిగిన పిల్లలకు మాసాపేట కు చెందిన నాగ దస్తగిరి వర్ధంతి సందర్భంగా తన కుమార్తె నాగేశ్వరి అన్నదానం చేశారు. తన తండ్రి నాగ దస్తగిరి ఆత్మ శాంతి కోసం తాము వికలాంగుల పిల్లలకు పౌష్టికాహారం అందించాలని లక్ష్యంతో చేశామన్నారు. సురేందర్ రెడ్డి మాట్లాడుతూ లయన్స్ క్లబ్ వారు భవితా కేంద్రముకు చాలా సార్లు ఏదో రూపముగా సహాయం చేయడం హర్షించదగ్గ విషయం అన్నారు. ఈ సందర్భంగా భవిత కేంద్రం నడుపుతున్న సురేంద్ర రెడ్డి మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కూడా మా పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని కోరారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు లయన్ హరీష్ చంద్ర, భవిత కేంద్రం సిబ్బంది ,భాను ప్రకాష్ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక ఉత్సవాలు దేశభక్తిని పెంపొందిస్తాయి

ఓబులవారిపల్లె, ఆగస్టు 10,

ప్రభాతవార్త:

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆధ్యాత్మిక ఉత్సవాలు అత్యంత ప్రతిష్టాత్మకంగా తీసుకొని నేటి భారతంలో దేశభక్తిని పెంపొందిచాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాలు జరుపుకోవడం జరుగుతోందని ఎండీవో విజయారావు సూచించారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌పై బుధవారం మండల పరిధిలోని వై.కోట జిల్లా పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాలలో విద్యార్థులనుద్దేశించి స్వాతంత్ర్య సమరయోధుల గురించి, స్వాతంత్ర్యం ఎలా వచ్చింది, వారి ప్రాణత్యాగాల గురించి విద్యార్థులకు తెలిపారు. ప్రాణం కంటే దేశభక్తి గొప్పదన్నారు. ప్రతి ఒక్కరూ దేశభక్తిని పెంపొందించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో వై.కోట సర్పంచి ఈశ్వరయ్య, ఉపాధ్యాయులు, ఈవోపీఆర్డీ కృష్ణమూర్తి, స్థానిక వైసీపీ నాయకులు దేశయ్య, పంచాయతీ కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మాజీ రాష్ట్రపతి వీవీ గిరి సేవలు అమోఘం..

ఓబులవారిపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త:

మాజీ రాష్ట్రపతి వీవీ గిరి దేశానికి చేసిన సేవలు అమోఘమని ఎంపీడీవో విజయారావు అన్నారు. బుధవారం ఆయన స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వీవీ గిరి జయంతి వేడుకలను పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ రామమోహన్, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు తదితరులు పాల్గొన్నారు.

వైద్యులకు ఘన సన్మానం

- ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషా

కడప కార్పొరేషన్, ఆగస్టు 10,

ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ అధికారంలోకి వచ్చాక విద్యా, వ్యవసాయంతో పాటు వైద్యానికి పెద్దపీట వేస్తున్నట్లు ఉప ముఖ్యమంత్రి ఎస్.బి.అంజాద్‌బాషా పేర్కొన్నారు. బుధవారం కడప నగరంలోని సాయిపేటలో ఏఎం మల్టీ స్పెషాలిటీ క్లినిక్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మంత్రి అంజాద్‌బాషా పాల్గొన్నారు. డా.మహ్మద్ తాబ్‌రేజ్ ఉపముఖ్యమంత్రి అంజాద్‌బాషాను, డాక్టర్లు సొహైల్ అహ్మద్, జమాల్ తదితర ప్రముఖ డాక్టర్లను శాలువా కప్పి ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ప్రభుత్వం వైద్య రంగానికి సహకరిస్తున్నట్లు తెలిపారు. డాక్టర్ మహ్మద్ తాబ్‌రేజ్ మాట్లాడుతూ 24 గంటలు ప్రజలకు వైద్య సేవలు అందిస్తామన్నారు. ఉచిత మెడికల్ క్యాంప్‌లు నిర్వహించి ప్రజలకు ఉచితంగా మందులు పంపిణీ చేస్తామని కూడా చెప్పారు. ఈ కార్యక్రమ

ఉపాధి, ఉద్యోగ అవకాశాలకు పోరాటాలే శరణ్యం

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:

రెవల్యూషన్ యువజన సంఘం (ఆర్‌వైయూ) 2వ అవిర్భావ దినోత్సవం సందర్భంగా గనంగా సంఘం కార్యాలయంలో జెండా ఆవిష్కరణ చేశారు. ఈ సందర్భంగా అధ్యక్షులు రవి శంకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలో రోజు రోజుకు నిరుద్యోగ సమస్య పెరుగు తోందని, ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం చదువుకున్న నిరుద్యోగులు రాష్ట్రాలు, దేశాలు దాటి పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అధికారప్రతిపక్షాలు నిరుద్యోగ సమస్యను పక్కన పెట్టి వ్యక్తిగతం చేసుకుంటూ కాలం వృథా చేస్తున్నారని విమర్శించారు. నిరుద్యోగులకు ఆర్వఐయూ బాసటా నిలుస్తుందని ఉపాధి ఉద్యోగ అవకాశాల కోసం పోరాటాలకు సిద్ధం కావాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎస్‌యూ కడప జిల్లా అధ్యక్షులు ప్రశాంత్, అన్నమయ్య జిల్లా అధ్యక్షులు చెన్నకేశవ రెడ్డి, స్థానిక నాయకులు పాల్గొన్నారు.

ఆగస్టు 27న ఏపీఎస్‌యూ ప్లీనరీ సమావేశం

కడప ఎడ్యుకేషన్, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ఏపీఎస్‌యూ ఏపీ విద్యార్థి సంఘం రాష్ట్ర ప్లీనరీ సమావేశాలు ఆగస్టు 27, 28 తేదీల్లో కర్నూలు నగర వేదికగా జరుగుతున్నట్లు ఈ ప్లీనరీ సమావేశాల్లో విద్యార్థులు, యువకులు, మేధావులు పాల్గొని జయప్రదం చేయాలని ఏపీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షులు జయవర్ధన్ పిలుపునిచ్చారు. ప్లీనరికి సంబంధించిన కరపత్రాలను కడప నగరంలోని ఆర్‌కే ఒకేషనల్ జూనియర్ కాలేజీలో విద్యార్థులతో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఏపీఎస్‌యూ నాయకులు సమద్, హజీం, సుభాన్, మదన్, గణపతి, నాగూర్ తదితరులు పాల్గొన్నారు.

విద్యుత్తు సవరణ బిల్లు కార్పొరేట్ల మేలుకే!

కడప వైద్య విభాగం, ఆగస్టు 10, ప్రభాతవార్త:

విద్యుత్తు చట్టం సవరణ బిల్లును రద్దు చేయాలని అది కార్పొరేట్ల మేలు చేసేందుకే కేంద్ర ప్రభుత్వం పార్ల మెంటులో ప్రవేశపెట్టిందని సీఐటీయూ, ఏపీ రైతు సంఘం జిల్లా జిల్లా ప్రధాన కార్యదర్శి బి.మనోహర్, బి.దస్తగిరిరెడ్డి తెలిపారు. బుధవారం కడప పాత బస్టాండు ఆవరణలో విద్యుత్తు చట్ట సవరణ బిల్లు జీవో కాపీలను దహనం చేశారు. ఈ సందర్భగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఈనెల 8వ తేదీన కేంద్ర మంత్రి ఆర్.కె.సింగ్ పార్లమెంటు విద్యుత్తు చట్ట సవరణ బిల్లును ప్రతిపక్ష ఎంపీలు వ్యతిరేకిస్తున్నా లెక్క చేయకుండా బిల్లును ప్రవేశపెట్టారని వారు తెలిపారు. సీఐటీయూ జిల్లా అధ్యక్షుడు కామనూరు శ్రీనివాసులరెడ్డి మాట్లాడుతూ ప్రజలకు నాణ్యమైన విద్యుత్తు అందరు విద్యుత్తు ఉద్యోగులకు ఉపాధి పోతుందని ప్రైవేటు వారి ఇష్టారాజ్యంగా బిల్లులు వసూలు చేస్తారన్నారు. కావున బిల్లును రద్దు చేయాలని కోరుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా నాయకులు పాపింరెడ్డి, చంద్రారెడ్డి, ఓబులేసు, మల్లీ, రమణ, మాబాషా తదితరులు పాల్గొన్నారు.

ట్రూ అప్ ఛార్జీల రూపంలో బాదుడే బాదుడు..

టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ

కడప వైద్య విభాగం, ఆగస్టు 10, ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలతో డిస్కంలకు వచ్చిన నష్టాన్ని పూడ్చుకోవడానికి వినియోగదారుల నుంచి ఆగస్టు నెల నుంచి 36 నెలల పాటు యూనిట్‌కు 0.22 పైసలు చొప్పున బాదుడే బాదుడుకు రాష్ట్ర ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, ఈ నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని టీడీపీ జిల్లా ప్రధాన కార్యదర్శి వికాస్ హరికృష్ణ డిమాండ్ చేశారు. ఎస్సీ, ఎస్టీలకు ఇచ్చే ఉచిత విద్యుత్తుకు కూడా సవాలక్ష ఆంక్షలతో పథకానికి మంగళం పాడుతున్నా రన్నారు. ఇప్పటికైనా పెంచిన ట్రూప్ ఛార్జీల బాదుడు మానుకోవా లని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ రాష్ట్ర బీసీ సెల్ కార్యదర్శి నభీకోట శ్రీనివాసులు, 44వ డివిజన్ బాధ్యుడు పఠాన్ ఖాజాపీర్ పాల్గొన్నారు.

దంత వ్యాధులకు అత్యాధునిక వైద్యం

కడప వైద్య విభాగం, ఆగస్టు 10, ప్రభాతవార్త:

దంత సంబంధ వ్యాధులకు అత్యాధునిక వైద్యం అందుబాటులో కలదని ప్రముఖ దంత వైద్య నిపుణులు డా.కె.వి.పవన్‌కుమార్‌రెడ్డి, చిగుర్ల వ్యాధి నిపుణులు డా.చరితారెడ్డిలు పేర్కొన్నారు. బుధవారం స్థానిక ఆర్టీసీ బస్టాండు దగ్గరలోని వివేకానంద నగర్, పాత హీరో హోండా షోరూం వెనకాల పవన్ డెంటల్ కేర్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్‌లో మాట్లాడుతూ అన్ని రకాల దంత వ్యాధులకు దంత సమస్యలకు ఆధునిక పరికరాలతో వైద్యం అందిస్తామన్నారు. ఈహెచ్‌ఎస్ మరియు డబ్ల్యూజేహెచ్‌ఎస్ స్కీం ద్వారా ఉచితంగా వైద్య సేవలు అందిస్తామన్నారు. చిగుర్ల వాపులు, పిప్పి పళ్లకు, ఎత్తు పళ్లు సరి చేసి క్రమ పరుచుట, రూట్ కెనాల్ ట్రీట్మెంట్ తదితర అన్ని రకాల దంత వ్యాధులకు అత్యాధునిక వైద్యం అందించుటలో మాకు ప్రత్యేకత ఉందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో కె.వీరారెడ్డి, శివారెడ్డి, ప్రముఖ డాక్టర్లు తదితరులు పాల్గొన్నారు.

తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలి

ములకల చెరువు, ఆగస్టు 10, ప్రభాతవార్త:

డ్వాక్రా మహిళా సభ్యులు బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించాలని మండల ఏపీఎం హరినాథ్ సూచించారు. మండలంలోని చౌడసముద్రంలో డ్వాక్రా సంఘాల సభ్యులతో సమైక్య సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకు లింకేజీ ద్వారా తీసుకున్న రుణాలు సకాలంలో చెల్లించి తిరిగి రుణం పొందాలన్నారు. తద్వారా సంఘాలు బలోపేతం అవుతున్నాయన్నారు. అనంతరం ఆజాదికా అమృత్ మహోత్సవ కార్యక్రమంలో డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు. మండలంలో ఈనెల 15వ నిర్వహించే ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతాయన్నారు. అనంతరం జెండాలతో డ్వాక్రా మహిళలు ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి రాంబాబు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

పోలీసుల ప్రాణాలకే రక్షణ కరవైంది

కడప వైద్య విభాగం, ఆగస్టు 10, ప్రభాతవార్త:

రాష్ట్రంలో వైసీపీ అరాచక శక్తుల నుంచి సాక్షాత్తు పోలీసుల ప్రాణాలకే రక్షణ లేకపోతే సామాన్య ప్రజల పరిస్థితి ఏమిటని టీడీపీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బి.హరిప్రసాద్, బెస్త సాధికార కమిటీ రాష్ట్ర అధ్యక్షులు యాటగిరి రాంప్రసాద్‌లు బుధవారం హరి టవర్స్‌లో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ప్రభుత్వాన్ని విమర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కొద్ది రోజుల క్రితం నంద్యాల డీఎస్పీ కార్యాలయంలో పనిచేసే కానిస్టేబుల్ గూడూరు సురేంద్రకుమార్‌ను నంద్యాల పట్టణం నడిబొడ్డున అందరూ చూస్తుండగానే దారుణంగా వెంటాడి వేటాడి రౌడీషీటర్లు హత్య చేశారు. కానిస్టేబుల్ కుటుంబాన్ని ప్రభుత్వమే తక్షణం ఆదుకోవాలని డిమాండ్ చేశారు. అధికార పార్టీ రాజకీయ క్రీడలకు పావులు కదపడం పక్కన పెట్టి శాంతిభద్రతలను కాపాడడంపై శ్రద్ధ పెటాటనలి పోలీసులకు హితవు పలికారు.

మిట్స్ అసోసియేట్ ప్రొఫెసర్‌కు యంగ్ సైటిస్టు అవార్డు

కురబలకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :

మిట్స్ కళాశాలకు చెందిన ఎలక్ట్రానిక్ అండ్ కమ్యూనికేషన్ ఇంజనీరింగ్ విభాగం అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ సౌమ్యరాజన్ మహాపాత్రోకు యంగ్ సైటిస్టు అవార్డును అందుకొన్నారు. ఇంజనీరింగ్, సైన్స్ అండ్ మెడిసిన్ రంగంలో అంతర్జాతీయ స్థాయిలో ఇన్నోస్2020-22 అవార్డులను అందజేసినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్ తెలిపారు. సౌమ్యరాజన్ మహాపాత్రో ఇంజనీరింగ్ రంగంలో పరిశోదనల్లో చేసిన కృషికి గానూ ఈ అవార్డును ఆయనకు అందజేశారని ప్రిన్సిపాల్ తెలిపారు. అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనపరచిన ఈ ప్రొఫెసర్‌ను కరస్పాండెంట్ డాక్టర్ ఎన్.విజయభాస్కర్‌చౌదరి, ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ కీర్తి నాదేళ్ళ, ప్రిన్సిపాల్ విభాగాదిపతులు, అధ్యాపకులు అభినందించారు.

శ్రీకాళహస్తిలో 14న జిల్లా బాల్‌బ్యాటెమెంటన్ జట్ల ఎంపిక

కురబలకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :

బాలాజి జిల్లాలోని శ్రీకాళహస్తిలోని మహిళా డిగ్రీ కళాశాల మైదానంలో ఈనెల 14న జిల్లా బాల్‌బ్యాట్‌మెంటన్ జట్లు ఎంపి నిర్వహిస్తారని బాల్‌బ్యాట్‌మెంటన్ ఛైర్మెన్ జంగా రాఘవరెడ్డి తెలిపారు. అన్నమయ్య, బాలాజి, చిత్తూరు జిల్లాలకు చెందిన సబ్‌జూనియర్ క్రీడాకారులు 2006లోపు జూనియర్ 2003లోపు జన్మించి ఉండాలన్నారు. ఈ సెలక్షన్‌నకు హాజరయ్యే క్రీడాకారులు ఆధార్‌కార్డు, బ్రెడ్‌గ్రూప్ తప్పనిసరిగా తీసుకురావాలన్నారు. డ్రస్‌కోడ్‌ను తప్పనిసరిగా వాడాలన్నారు. ఈ జట్ల ఎంపికకు శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బియ్యపు మధుసూదన్‌రెడ్డి, జిల్లా బాల్‌బ్యాట్‌మెంటన్ అసోసియేషన్ అధ్యక్షులు వెంకటరెడ్డి, ఛైర్మెన్ రాఘవరెడ్డిల ఆధ్వర్యంలో ఎంపిక చేయబడుతాయన్నారు. క్రీడాకారులు 7013754776 నెంబర్‌ను సంప్రదించాలన్నారు.

ముఖ్యమంత్రిగా చంద్రబాబు కావాలని ప్రత్యేక ప్రార్థనలు

నిమ్మనపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త:

రాష్ట్ర నూతన ముఖ్యమంత్రిగా చంద్రబాబే కావాలని మొహర్రం పండగ సందర్భంగా నిమ్మనపల్లె మండలం కొండయ్యగారిపల్లెలో మొహర్రం వేడుకల్లో పాల్గొన్న జయరామ్‌నాయుడు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజావ్యతిరేక విధానాలు అవలంభిస్తున్న అధికారపార్టీని గద్దె దింపాలంటే టిడిపి శ్రేణులు ఏకదాటిగా నడవాలన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ మల్లప్ప, మాజీ సర్పంచ్ దామోదర్‌రెడ్డి, టిడిపి నాయకులు మహేంద్రరెడ్డి, శివకుమార్‌రాయల్, ముస్లిం పెద్దలు అమీర్‌ఖాన్, గౌస్‌ఖాన్ తదితరులు పాల్గొన్నారు. కొండయ్యగారిపల్లెలో ముస్లింల ఆధ్వర్యంలో ఆయనకు స్వాగతం పలికారు.

ఎస్‌సి వర్గీకరణ కోసం బిల్లు ప్రవేశపెట్టాలి

పెద్దతిప్పసముద్రం, ఆగస్టు 10 ప్రభాతవార్త :

బిజెపి ప్రభుత్వానికి ఎస్‌సిలపై కనికరం ఉంటే పార్లమెంటులో ఎస్‌సి వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ నాయకులు డిమాండ్ చేశారు. బుధవారం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని మండల తహశీల్దార్ కార్యాలయంలో అందజేశారు. బిజెపి ప్రభుత్వం ఎస్‌సి వర్గీకరణకు చేయకపోతే రాజకీయంగా భవిష్యత్తులో తగిన మూల్యం చెల్లించుకోక తప్పదని హెచ్చరించారు. దీనిపై 13రోజులుగా రిలేదీక్షలు చేస్తున్నా కేంద్ర ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు చిన్న రామన్న, కాట్నగల్లు బాబు, వెంకటేష్ బూచిపల్లె శీన తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్, ఎమ్మెల్యేచే అవార్డు అందుకొన్న జివిఐసి విద్యార్థులు

కురబలకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :

ఆజాదీకా అమృత్ మహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో గోల్డన్‌వ్యాలీ విద్యార్థులు ప్రతిభ కనపరిచారు. బుధవారం రాయచోటిలోని పిడిఆర్ కన్వర్షన్‌హాలులో ప్రతిభ కనపరచిన విద్యార్థులకు అన్నమయ్య జిల్లా కలెక్టర్ పిఎస్.గిరీష, రాయచోటి ఎమ్మెల్యే శ్రీకాంత్‌రెడ్డిలచే అవార్డు, రివార్డులను ప్రధానం చేశారు. బిఈఎస్ మోడల్‌హైస్కూల్‌కు చెందిన విద్యార్థులు కాశ్వీ, రెడ్డిశ్రీ, ఉత్తేజ్, మహమ్మద్‌ముజాసిద్‌లు ఈ అవార్డులను అందుకొన్నారు. విద్యార్థులను గోల్డన్‌వ్యాలీ విద్యాసంస్థల అధినేత ఎన్‌వి.రమణారెడ్డి, ప్రిన్సిపాల్ కెవి.రమణ, పాఠశాల టీచర్లు అభినందించారు.

ఇంటింటా న్యాయ ప్రచారం

కడప లీగల్, ఆగస్టు 10, ప్రభాతవార్త:

ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా భారతదేశానికి స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయిన సందర్భంగా ఇంటింటి న్యాయ ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో భాగంగా సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జీ శ్రీమతి కవిత, జిల్లా న్యాయ సేవాధికార సంస్థ వారు ఇంటింటి న్యాయ ప్రచారం నిర్వహించారు. ఇందులో నల్సా పథకం, ఉచిత న్యాయ సహాయం, సీనియర్ సిటిజన్ యాక్ట్, జాతీయ లోక్ అదాలత్‌ల కరపత్రాలను అందజేస్తూ న్యాయ సేవల గురించి వివరించారు. ఇంటింటికి ప్రచారం నిర్వహించడం ద్వారా ప్రజలు ఇంటి వద్దకు న్యాయ సేవలు చేరవేసేందుకు, న్యాయ సేవలు లభ్యత, ఫిర్యాదులు పరిష్కార యంత్రాంగం పట్ల అవగాహన కలుగుతుందన్నారు.

మండలనాయకులతో సమీక్షా సమావేశం

చక్రాయపేట, ఆగస్టు 10ప్రభాతవార్త:

చక్రాయపేట మండలంలో హౌసింగ్‌పై ఓఎస్‌డి, పిఎడిఎ, మండల ప్రత్యేక అధికారి, తహశీల్దార్, ఎంపిడివో, జడ్పీటిసి సభ్యులు శివప్రసాద్‌రెడ్డి మండలంలోని సర్పంచ్‌లు, స్థానిక నాయకులు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు, హౌ సింగ్ సిబ్బందితో బుధవారం సమీక్ష సమావేశం నిర్వహించారు.

సోమిరెడ్డిపల్లెలో ఘనంగా మొహర్రం వేడుకలు

బ్రహ్మంగారి మఠం, ఆగష్టు 10 ప్రభాతవార్త :

మండలంలోని సోమిరెడ్డిపల్లె గ్రామంలో నాలుగు రోజుల నుండి మొహర్రం పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించడం జరిగింది. బుధవారం నాల్గవ రోజు మొహర్రం పండుగను పురస్కరించుకొని కుల, మతాలకు అతీతంగా పీర్లు ఊరేగింపు కార్యక్రమంలో గ్రామస్తులు భక్తి శ్రద్ధలతో పాల్గొన్నారు. రాత్రికి అగ్ని గుండ ప్రవేశం నిర్వహించనున్నట్లు గ్రామస్తులు తెలిపారు. త్యాగానికి ప్రతీక అయిన ఈ మొహర్రం పండుగను భక్తి శ్రద్ధలతో నిర్వహించుకోవడం పరిపాటి. ప్రతి యేడాదిలాగా ఈ ఏడాది కూడా పీర్లు ఊరేగింపు కార్యక్రమాన్ని అంగరంగ వైభవంగా నిర్వహించారు.

వైకాపా యువనేత బావాజీకి ఎంపి రిటర్న్‌గిఫ్ట్

కలికిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త :

విజయవాడలో గత నెల 7వ తేదీన జరిగిన వైకాపా ప్లీనరీ సమావేశాన్ని విజయవంతం చేసినందుకు రాజంపేట ఎంపి పెద్దిరెడ్డి వెంకటమిథున్‌రెడ్డి కలికిరి మండల వైకాపా యువనేత బావాజీకి రిటర్న్ గిఫ్ట్ పంపారు. ప్లీనరీ సమా వేశానికి యువనేత బావాజీ 150 మంది నేతలు, కార్యకర్త లను మూడు బస్సులలో తీసుకెళ్ళారు. దీంతో సంతోషించిన ఎంపి మిథున్‌రెడ్డి ప్లీనరీ బ్యాగులను, పరికరాలను యునేత బావాజీకి పంపారు. దీంతో బుధవారం కలికిరి ఆర్‌అండ్‌బి అతిథి గృహంలో వైకాపా నాయకులకు యువనేత బావాజీ, మైనార్టీ కార్పొరేసన్ ఛైర్మన్ ఇక్బాల్ అహమ్మద్‌ఖాన్, ఆయన సోదరులు ఫయాజ్ అహమ్మద్‌ఖాన్, ఎస్సీసెల్ కార్యదర్శి వి.హరిలు సంయుక్తంగా ప్లీనరీ పరికరాలు అందజేశారు. ఈ సందర్భంగా వైకాపా నాయకులు మాట్లాడుతూ ప్లీనరీ సమావేశానికి వెళ్లిన ఉత్సాహంతో వైకాపా విజయానికి కృషి చేయాలని కోరారు.

బ్యాంకు రుణాలతో ఆర్థికాభివృద్ధి సాధించాలి

ఎపిఎం దేవసేన

కలికిరి, ఆగస్టు 10 ప్రభాతవార్త

బ్యాంకుల ద్వారా తీసుకున్న రుణాలు సభ్యులు సద్వినియోగం చేసుకొని ఆర్థికంగా అభివృద్ధిచెందాలని వెలుగు ఎపిఎం దేవసేన పేర్కొన్నారు. బుధవారం కలికిరి మండలం మర్రికుంటపల్లి పంచాయతీ విఓ సమావేశానికి ఎపిఎం హాజరయ్యారు. గతంలో సభ్యులు తీసుకున్న రుణాలు ప్రతి నెలా సకాలంలో చెల్లించాలన్నారు. ప్రభుత్వం వెలుగు సభ్యులకు అందజేస్తున్న సంక్షేమ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. ప్రభుత్వం పిలుపునిచ్చిన ఆజాద్‌కా అమృత్ కార్యక్రమంలో పాల్గొని సభ్యులు విజయవంతం చేయాలన్నారు. సమావేశంలో సిసి ఆంజనేయులు, సంఘమిత్ర, విఓలు, సభ్యులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణపై ఎమ్మార్పీఎస్ నల్లజెండాల ప్రదర్శన

తంబళ్లపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :

ఎమ్మార్పీఎస్, ఎంఎస్సీ రాష్ట్రస్థాయి నాయకుల ఆదేశాల మేరకు బుధవారం ఎమ్మార్పీఎస్ నాయకులు తంబళ్లపల్లె మండల కేంద్రంలో నల్లజెండాల ప్రదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా తంబళ్లపల్లె నియోజకవర్గ ఇన్‌చార్జి మల్లికార్జున మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం ఎస్సీ వర్గీకరణపై మాట తప్పి అణగారిన మాదిగ సామాజిక వర్గాలకు పచ్చి మోసం చేసిందన్నారు. రాబోయే రోజుల్లో బీజేపీకి తగిన బుద్ధి చెప్పి చిత్తుగా ఓడించి మాదిగల సత్తా రుచి చూపిస్తామన్నారు. అనంతరం నల్లజెండాలతో పురవీధుల్లో ర్యాలీ నిర్వహించి తహసీల్దార్ కార్యాలయం చేరుకుని డిప్యూటీ తహసీల్దార్ హరిప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భాస్కర్, నాగమల్లయ్య, జగదీష్, వెంకటేష్, మారప్ప, హరి, విష్ణు, కిరణ్,తేజ, రెడ్డప్ప, శంకర్‌లు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులపై నిష్పక్షపాతంగా సామాజిక తనిఖీ

– డీఆర్‌పీ చెన్నకృష్ణయ్య

తంబళ్లపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :

తంబళ్లపల్లి మండలంలో గతంలో జరిగిన అభివృద్ధి పనులపై నిష్పక్షపాతంగా సామాజిక సర్వే నిర్వహించినట్లు డీఆర్‌పీ చెన్నకృష్ణయ్య తెలిపారు. బుధవారం ఆయన విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో 344 అభివృద్ధి పనులు జరిగాయని, అందులో పంచాయతీరాజ్‌లో 322, ఆర్‌డబ్ల్యూఎస్‌లో 14, సీసీ కాలువలు 8 పనులను గత నెల 25వ తేదీ నుండి సామాజిక సర్వే జరిపి నేటితో ముగించామన్నారు. ఈ జరిగిన అభివృద్ధి పనుల్లో ఎక్కువ పనులకు బిల్లులు చెల్లింపు కాలేదని, పెట్టుబడికి భయపడి కాంట్రాక్టర్లు ముందుకు రాలేదని, స్థలాల కేటాయింపులో తలెత్తిన సమస్యలతో పనులు నిలిచిపోయినట్లు తమ దృష్టికి వచ్చినట్లు తెలిపారు. మండలంలో జరిగిన అభివృద్ధి పనుల సామాజిక సర్వే రిపోర్టులను ఉన్నతాధికారులకు నివేదించినట్లు చెప్పారు. ఈ సర్వేలో ఆర్‌డబ్ల్యూఎస్, పీఆర్ ఏఈలు అశోక్, హరినాథ్, డీఆర్‌పీలు శివ, సతీష్‌కుమార్, సచివాలయ, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.

బీజేపీకి తగిన గుణపాఠం చెబుతాం

బి.కొత్తకోట, ఆగస్టు 10 ప్రభాతవార్త :

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించడంలో కేంద్ర ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందని, రాబోయే ఎన్నికల్లో బీజేపీకి తగిన గుణపాఠం చెబుతామని ఎమ్మార్పీఎస్ తంబళ్లపల్లి ఇన్‌చార్జి దుమ్ము చిన్నా కేంద్ర ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఎస్సీ వర్గీకరణ బిల్లును పార్లమెంటులో ప్రవేశపెట్టి చట్టబద్ధత కల్పించాలని కేంద్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఓ వినతిపత్రాన్ని ఎమ్మార్పీఎస్ నాయకులు బుధవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో వీఆర్వో అమరనారాయణకు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు భవాని వెంకటేష్, పలక రవి, లక్ష్మన్న, గంగులప్ప, రాముడు తదితరులు పాల్గొన్నారు.

24న జరిగే వర్కర్స్ సభను జయప్రదం చేయండి

మదనపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :

పట్టణంలో ఈనెల 24న జరిగే మున్సిపల్ వర్కర్స్ యూనియన్ జిల్లా మహాసభలను జయప్రదం చేయాలని జిల్లా నాయకులు మస్తాన్, సురేష్‌కుమార్‌లు తెలిపారు. బుధవారం సంతగేటులోని యూనియన్ కార్యాలయంలో కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లా మహాసభకు రాష్ట్ర ఉపాధ్యక్షులు రామచంద్రయ్య, జనరల్ సెక్రటరి బండల రవి హాజరవుతారన్నారు. జిల్లాలోని రాజంపేట, రాయచోటి, మదనపల్లెలోని మున్సిపల్ కార్మికులు ఈ మహాసభకు తరలిరావాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు నాగరాజు, భాగ్యమ్మ, వెంకటరత్నమ్మ, మధు, నరసింహులు తదితరులు పాల్గొన్నారు.

రైతుల సమస్యలపై మార్కెట్‌యార్డులో ధర్నా

మదనపల్లె, ఆగస్టు 10 ప్రభాతవార్త :

టమోటా రైతుల సమస్యలు పరిష్కరించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి పి.శ్రీనివాసులు ఆధ్వర్యంలో రైతుసంఘం నాయకులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు గిట్టుబాటు ధర కల్పించి రైతులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ప్రభుత్వమే టమెటాలను కొనుగోలు చేసి మార్కెట్‌యార్డులో జాక్‌పాట్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. అదే విధంగా మార్కెట్‌యార్డులో రైతులకు విశ్రాంతి భవనం కేటాయించాలన్నారు. రాష్ట్రంలోనే పేరుపొందిన మార్కెట్‌యార్డులో సౌకర్యాలు లేక రైతులు ఇబ్బందులు పడుతున్నారన్నారు. మండీ యజమానులు సిండికేట్‌గా ఏర్పడడం వల్ల రైతులు అన్ని విధాల నష్టపోతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు శ్యామసుందర్, గణేష్‌రెడ్డి, ఈశ్వర్‌నాయుడు, లక్ష్మినారాయణ, రమణారెడ్డి, మల్లికార్జున తదితరులు పాల్గొన్నారు.

క్రీడలతోనే మానసిక ఉల్లాసం

వాల్మీకిపురం,ఆగష్టు 10 :ప్రభాతవార్త

క్రీడలతోనే మానసిక ఉల్లాసం అని సీనియర్ కోచ్ చక్రధర్ అన్నారు.స్థానిక జివిఎస్‌సిఎస్ క్రికెట్ క్రీడా మైదానంలో టి-20 క్రికెట్ టోర్నమెంట్‌లో వారియర్స్ వర్సస్ కెఎస్‌ఎస్‌బి మ్యాచ్ సాగింది.తొలిత బ్యాటింగ్ చేసిన విసిసి వారియర్స్ ఏడు వికెట్లు కోల్పోయి 152 పరుగులు చేసింది. అనంతరం బ్యాటింగ్ చేసిన కెఎస్‌ఎస్‌బి జట్టు 19.5 ఓవర్లకు 153 పరుగులతో విజయం సాధించారు.ఈ జట్టులో అకీబ్ సాహెబ్ 63 పరుగులు సాధించి, మూడు వికెట్లు తీసుకొన్నాడు.అదే విధంగా జివిఎస్‌ఎస్ గ్లాడియేటర్ మొదటి బ్యాటింగ్ చేసి 121పరుగులు చేసి ఏడు వికెట్లు కోల్పోయింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్థానిక సబ్ సెంటర్ క్రీడాకారులు ఎంతో మంది రాష్ట్ర,జిల్లా స్థాయిలలో రాణించారు.గ్రామీణ ప్రాంతాలలో ప్రతి పిల్లాడు బ్యాట్‌ను చేత బట్టి క్రికెట్ క్రీడపై ఎక్కువ మక్కువగా వున్నారు.ఈ టోర్నమెంట్ నాలుగు రోజుల పాటు సాగుతుంది.ఈ కార్యక్రమంలో సీనియర్ క్రీడాకారులు శ్రీధర్ కుమార్,షాహీద్,భరత్ తదితరులు పాల్గొన్నారు.

యుద్ధాలతో వినాశనం తప్పదు

వాల్మీకిపురం, ఆగష్టు 10 :ప్రభాతవార్త

యుద్ధాలతో వినాశనం తప్పదని అప్స్కాస్ట్ కడప రీజనల్ కోఆర్డినేటర్ కె.రాజు అన్నారు. పివిసి ప్రభుత్వ ఉన్నత హైస్కూల్‌లో శాస్త్ర సాంకేతిక మండలి(అప్స్కాస్ట్) ఆధ్వర్యంలో హిరోషిమా-నాగసాకీ దేను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 1945 సంవత్సరంలో రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో జపాన్ దేశం హిరోషిమా, న

జగనన్న లేఔట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

– పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి

వేంపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త :

వేంపల్లె మండల పరిధిలోని అన్ని జగనన్న లేఔట్లపై ప్రత్యేక శ్రద్ధ చూపాలని పాడా ఓఎస్డీ అనీల్‌కుమార్‌రెడ్డి అన్నారు. వేంపల్లెలోని ఎంపీడీవో కార్యాలయంలో బుధవారం జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి, మండల స్థాయి అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డీ మాట్లాడుతూ ఆయా గ్రామ సచివాలయాల పరిధిలో ఉన్న ఇళ్లను సకాలంలో పూర్తి చేయాలని, లబ్ధిదారులకు అవగాహన కల్పించి, ఇళ్ల నిర్మాణాలకు అవసరమైన సామాగ్రిని తక్షణమే అందించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. జడ్పీటీసీ సభ్యుడు రవికుమార్‌రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అర్హులైన అందరికీ ఇళ్లు మంజూరు చేస్తున్నారన్నారు. పేద ప్రజల సంక్షేమం కోసం అనేక సంక్షేమ పథకాలను సీఎం అమలు చేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం నిర్దేశించిన వ్యవధిలో ఇళ్ల నిర్మాణాలు చేపట్టకపోతే ఇళ్ల పట్టాలను రద్దు చేస్తారన్నారు. కార్యక్రమంలో ప్రత్యేకాధికారి రవీంద్రనాథ్‌రెడ్డి, ఎంపీడీవో మల్లికార్జునరెడ్డి, సూపరింటెండెంట్ సోమశేఖర్‌రెడ్డి, హౌసింగ్ ఏఈ సుక్రమ్‌రెడ్డి, ఏపీఎం బాలస్వామి, ఆర్‌డబ్ల్యూఎస్ ఏఈ రమేష్‌రెడ్డి, సర్పంచులు రామగంగిరెడ్డి, మునేష్, మల్లయ్య, ఎంపీటీసీలు భారతి, చంద్ర ఓబుళరెడ్డి, శివశంకర్‌రెడ్డి, బాబాషరీఫ్, రహంతుల్లా, కాంట్రాక్టర్లు మోహన్‌పవార్, కృష్ణతేజ, సచివాలయ ఉద్యోగులు, వీఆర్వోలు పాల్గొన్నారు.

గృహనిర్మాణాల కోసం ఇసుకను ప్రభుత్వమే ఉచితంగా ఇవ్వాలి

వేంపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త :

గృహనిర్మాణాల కోసం ప్రభుత్వమే ఇసుకను ఉచితంగా ఇవ్వాలని భవన నిర్మాణ కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి రామాంజనేయులు డిమాండ్‌చేశారు. బుధవారం వేంపల్లెలోని నాలుగురోడ్ల కూడలిలో ఆ సంఘం కార్మికులు, నాయకులు నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా రామాంజనేయులు మాట్లాడుతూ గత మూడేళ్లుగా తమ సంక్షేమానికి సంబంధించి పెండింగ్‌లో ఉన్న క్లెయిమ్‌లను, అలాగే గుర్తింపు కార్డులను ఇవ్వాలని కోరారు. అంతేకాకుండా స్టీలు, సిమెంటు ధరలను తగ్గించి ప్రజలకు అందుబాటులో తీసుకురావాలని ప్రభుత్వాన్ని విన్నవించారు. కార్యక్రమంలో సంఘం నాయకులు సి.బాలాజి, రామాంజనేయులు, దస్తగిరి, జమాల్, శ్రీనివాసులు, బాలాజి, సిద్దయ్య, సుబ్బారావు, రవి, నాగేశ్వరరావు, చిన్నటోపీ, శేఖర్, నాగరాజు, శివ, ఖాసిం, తదితరులు పాల్గొన్నారు.

మల్బరీ సాగుతో అధిక లాభాలు పొందవచ్చు

రామాపురం, ఆగస్టు 10ప్రభాతవార్త:

మల్బరీ సాగుతో అధిక లాభాలు పొందవచ్చునని ఏఎస్‌వో నాగసుబ్బరాయుడు అన్నారు. మండలంలోని సరస్వతిపల్లె పంచాయతీలో సరస్వతిపల్లి కస్పా దళితవాడ ఉడుమువారిపల్లి గ్రామాలలో బుధవారం ఆయన పర్యటించి చిన్న సన్నకారు రైతులకు మలబరీ సాగుపై సూచనలు, సలహాలు ఇచ్చి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సీ, ఎస్టీ రైతులు ఐదు ఎకరాల లోపల ఉండే సన్నచిన్నకారు రైతులకు షెడ్ నిర్మాణాలకు 4.5 లక్షలు 90 శాతం సబ్సిడీతో ప్రభుత్వం అందిస్తుందన్నారు. మార్కెటింగ్ చేసుకోవడానికి మదనపల్లి, కుప్పం, పలమనేరు, హిందూపురం ప్రాంతాలలో మార్కెటింగ్ సౌకర్యాలు ఉన్నాయన్నారు. పట్టుకు మంచి రేటు ఉందని ఆయన రైతులకు సూచించారు. నీటి సౌకర్యం గల రైతులు మల్బరీ సాగు చేసుకోవడం వల్ల అధిక లాభాలు పొందవచ్చన్నారు. ఆయన వెంట టిఎ విశ్వనాథరెడ్డి, రైతులు పాల్గొన్నారు.

ఇంటి స్థలాలకై విలేకరుల రిలే నిరాహార దీక్షలు

ఒంటిమిట్టఆగస్టు10ప్రభాతవార్త:

మండలంలో పలు పత్రికలోపని చేస్తున్న పాత్రికేయులుతమకు ఇంటిస్థలాలు ఇవ్వలని బుధవారం స్థానిక తహసిల్దార్ కార్యాలయం వద్ద రిలేనిరాహారదీక్షలు ప్రారంభించారు. బుధవారం ఉదయం దీక్షలను పాత్రి కేయులు ప్రారంభించారు. ఈ సందర్భంగా పాత్రికేయులు మాట్లాడుతూ కొన్ని సంవత్సరాలుగామండలంలో పాత్రికేయులుగా పని చేస్తున్న తమకు ఇంటి స్థలాలు ఇవ్వలేని ఆవేదన వ్యక్తం చేశారు. 2011 సంవత్సరంలో మండలంలోని పాత్రికేయులకు సుబ్బారావు బోటు వద్ద ఇంటి స్థలాలు ఇచ్చారు. ఇందుకు సంబందించి పట్టాలను కూడా పంపిణీ చేశారు. సంవత్సరాలు గడుస్తున్న ఇప్పటివరకు ఇంటిస్థలాలు ఇవ్వలేదు. గతంలో రెండు సార్లు దీక్షలు చేశారు. ఆప్పుడు ప్రజాప్రతినిదులు, జిల్లాఆదికారులు వచ్చి హామీలు ఇచ్చారు. కానీ ఆమలుకు నోచుకోలేదు. దీంతో తిరిగి దీక్షలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మండలంలోని పాత్రికేయులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న ఆజాదికా అమృత్ మహోత్సవ్

బ్రహ్మంగారి మఠం, ఆగస్టు 10 ప్రభాతవార్త :

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల ఆదేశాల మేరకు ఈ యేడాది 75వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను ఆజాదీకా అమృత్ మహోత్సవాలుగా ఆగస్టు 1వతేదీ నుండి 15వ తేదీ వరకు ప్రతి రోజూ పాఠశాలల నందు వివిధ రకాల సాంస్కృతిక కార్యక్రమాలలో భాగంగా బుధవారం విద్యార్థినులతో నాటకాలు, పాటల పోటీలు నిర్వహించడం జరిగిందని బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు లక్ష్మిదేవి, తెలుగు ఉపాధ్యాయులు లెక్కల కొండారెడ్డి పేర్కొన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్ కార్యక్రమానికి జిల్లా విద్యా శాఖ అధికారి దేవరాజు, జిల్లా సమగ్ర శిక్ష పథక అధికారి డా॥ అంబవరం ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. మండల విద్యా శాఖ అధికారి పుల్లయ్య అధ్యక్షతన కార్యక్రమాన్ని ఉద్దేశించి డిఈవో, ఎస్ఎస్ఏ పివో మాట్లాడుతూ కడప జిల్లా కలలకు, సాహిత్యం, సాంస్కృతిక కార్యక్రమాలకు పుట్టినిల్లు అన్నారు. ఈ నెల 11 నుండి హార్గర్ గ్రంథ కార్యక్రమం చేపట్టాలని, 13 నుండి ప్రతి ఒక్కరూ జాతీయ జెండాతో ర్యాలీలు, సెల్ఫీలు దిగి వెబ్‌సైట్‌లలో అప్‌లోడ్ చేయాల్సిన అవసరం ఉందన్నారు. కార్యక్రమంలో బాలికల-1 హాస్టల్ వార్డన్ వెంకటేశ్వరమ్మ, బాలికల-2 హాస్టల్ వార్డన్ విజయమ్మ, ఉపాధ్యాయులు నాగమణి, అరుణ, పుష్పలత, చెన్నమ్మ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి మరోకరికి గాయాలు

సంబేపల్లి, ఆగస్టు 10ప్రభాతవార్త:

మండల పరిధిలోని కర్నూలు-చిత్తూరు జాతీయ రహదారి నల్లగంగమ్మ క్రాస్ రోడ్డు సమీపంలో హెచ్‌పి పెట్రోల్ బంక్ వద్ద బుధవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో లారీ డ్రైవర్ బాబాజీ (35) మృతి చెందగా క్లీనర్‌కు గాయాలయ్యాయి. పోలీసుల వివరాల మేరకు పీలేరుకు చెందిన లారీ డ్రైవర్ బాబాజీ, కె.వి.పల్లెకు చెందిన లారీ క్లినర్ అన్వర్‌బాషా పీలేరు వైపు వెళ్తుండగా లారీ బ్రేక్ సమస్య రావడంతో నల్లగంగమ్మ క్రాస్ రోడ్డు సమీపంలో పెట్రోల్ బంక్ వద్దకు లారీ ఆపి చెక్ చేసుకుంటూ ఉండగా పీలేరు వెపు వస్తున్న మరో లారీ ఆగి ఉన్న లారీని ఢీకొట్టడంతో ఈ ప్రమాదం సంభవించింది. లారీ డ్రైవర్ అక్కడికక్కడే మృతి చెందాడు. క్లీనర్ అన్వర్‌బాషాకు గాయాలయ్యాయి. స్థానికులు 108కు సమాచారం అందజేయడంతో గాయపడిన వ్యక్తిని చికిత్స నిమిత్తం 108 వాహనం ద్వారా రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. ఈ మేరకు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

జేఎన్‌టీయూ బీటెక్ ఫలితాలు విడుదల

పులివెందుల, ఆగస్టు 10, ప్రభాతవార్త :

పులివెందుల జేఎన్‌టీయూ కళాశాలలో జూలైలో నిర్వహించిన బీటెక్ రెండో సంవత్సరం రెగ్యులర్ పరీక్ష ఫలితాలను బుధవారం విడుదల చేసినట్లు కళాశాల ప్రిన్సిపల్ జిఎస్ఎస్ రాజు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 355మంది విద్యార్థులు పరీక్షలు రాయగా 313మంది విద్యార్థులు ఉత్తీర్ణులు అయినట్లు తెలిపారు. తక్కువ సమయంలోనే ఫలితాలను విడుదల చేసినందుకు పరీక్ష కేంద్ర విభాగాధిపతులైన ప్రొఫెసర్ కె.త్యాగరాజన్, డాక్టర్ ఎస్.రాధాకృష్ణలను ప్రిన్సిపల్, వైస్ ప్రిన్సిపాళ్లు అభినందించారు. పరీక్ష ఫలితాలను కళాశాల వెబ్‌సైట్‌లో పొందు పరిచామని చెప్పారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుబ్బారెడ్డి, పరీక్ష కేంద్ర విభాగాల అధిపతులు, వివిధ డిపార్ట్‌మెంట్‌ల విభాగాధిపతులు అభినందనలు తెలిపారు.

ఇంటింటికి న్యాయసేవ

నందలూరు, ఆగస్టు 10 ప్రభాతవార్త

ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా బుధవారం ఇంటింటికి న్యాయసేవ కార్యక్రమాన్ని మండల లీగల్ సర్వీసెస్ కమిటి ఛైర్మన్ కమ్ జూనియర్ సివిల్‌జడ్జి కె.లత ఆదేశాల మేరకు నిర్వహించారు. ఇందులో భాగంగా నాగిరెడ్డిపల్లె, ఐస్ ఫాక్టరి, ఎర్రిపాపయ్యగారిపల్లె, పాటూరు, పెద్దూరు, నారాయణరాజుపేట, అరవపల్లె, శివరాంపురం గ్రామాల్లో ఇంటింటికి న్యాయసేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఉచిత న్యాయం అందరికి అందుబాటులో ఉంటుందని, సంవత్సర ఆదాయం 3 లక్షల లోపల ఉన్న ప్రతిఒక్కరు, మహిళలు, వృద్ధులు, పిల్లలు, వికలాంగులు తదితరులు ఉచిత న్యాయానికి అర్హులని తెలియజేశారు. మనకు స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు అయినందున ఆజాదిక అమృత్ మహోత్సవంలో భాగంగా ప్రతిఒక్కరు వారి ఇంటివద్ద జాతీయ జెండాను ఎగురవేయాలన్నారు. జాతీయ లోక్‌అదాలత్ గురించి అవగాహన కల్పించారు. ఈనెల 13న జరిగే జాతీయ లోక్ అదాలత్‌లో కేసులను పరిష్కరించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు సిబ్బంది తురుణ్‌కుమార్‌రెడ్డి, నారాయణసింగ్, మహబూబ్ పీరా, వెంకటేశ్, కోర్టు పోలీసులు విజయ్‌కుమార్‌రెడ్డి, శివశంకర్‌రెడ్డి, శివనాగేంద్రలు పాల్గొన్నారు.

200 మంది బాలబాలికలకు ఉచిత రక్త పరీక్షలు

పోరుమామిళ్ళ రూరల్, ఆగస్టు 10ప్రభాతవార్త:

మదర్ థెరిసా ఫౌండేషన్, బ్లైండ్ బ్రయాన్ హాస్పిటల్ వారి ఆధ్వర్యంలో పోరుమామిళ్ళలోని ప్రభుత్వ జడ్పీ పాఠశాలలో200 మంది బాలికలకు ఒక్కొక్కరికి 300 రూపాయలు విలువ చేసే రక్త పరీక్షలు బుధవారం ఉచితంగా మధర్ థెరిసా ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఫౌండేషన్ వ్యవస్థాపకులు రంగసముద్రం సర్పంచ్ చిత్తా రవిప్రకాష్‌రెడ్డి సూచన మేరకు ఉచితంగా చేయించారు. ఈ కార్యక్రమాన్ని సంస్థ మేనేజింగ్ ట్రస్టీ యువ నాయకులు చిత్తా గిరి ప్రతీణ్‌రెడ్డి ప్రారంభించారు. ఈ కార్యక్రమం రానున్న రెండు రోజులు కొనసాగుతుందని ఈ కార్యక్రమాన్ని సహకరిస్తున్న దాతలకు శ్రేయోభిలాషులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు పద్మాకర్‌రావు, ఉపాధ్యాయులు ప్రకాష్, హాస్పిటల్ సిబ్బంది బాషా, శేఖర్, నరసింహ, వెంకి, ప్రభావతి, రేణుక, పాఠశాల బాలబాలికలు పాల్గొన్నారు.

రెండు ద్విచక్ర వాహనాలు ఢీ – ఒకరికి గాయాలు

చిన్నమండెం, ఆగస్టు 10ప్రభాతవార్త:

చిన్నమండెం టపాసుల గోడాన్ దగ్గర రాయచోటి – మదనపల్లె ప్రధాన రహదారిలో బుధవారం రెండు ద్విచక్ర వాహనాలు ఢీ కొన్నాయి. సద్దలగుట్టపల్లెకు చెందిన షేక్ అహమ్మద్ బాషా తండ్రి గౌస్ ఎపి04 ఎటి 4497 ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా కలిబండకు చెందిన వరపన బాబురెడ్డి (20), తండ్రి నారాయణరెడ్డి తన ద్విచక్రవాహనంలో ఎపి39 డిఆర్ 9120లో రాంగ్ రూట్‌లో వచ్చి ఢీ కొట్టగా అహ్మద్ బాషాకు తీవ్ర గాయాలయ్యాయి. అతన్ని రాయచోటి ప్రభుత్వాస్పత్రికి తరలించారు. పూర్తి సమాచారం అందవలసి ఉంది.

అంగరంగ వైభవంగా గంధపు పీరు మెరవణి

చిన్నమండెం, ఆగస్టు 10ప్రభాతవార్త:

మొహరం ఉత్సవాలలో భాగంగా చివరిరోజు మంగళవారం గంధపుపీరు మెరవణిని హిందుముస్లిం సోదరులు చిన్నమండెంలో అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పీరును రాత్రి 9 గంటల నుండి ఉదయం 6 గంటల వరకు పురవీధుల్లో ఊరేగించారు. మొక్కుబడులు ఉన్నవారు టన్నులకొద్ది ఎండుకొబ్బరిని డివిటిలుగా ఏర్పాటు చేసి పీరు మెరవణికి వెలుగు నింపారు. ఈ ఉత్సవానికి జిల్లా వాసులే కాకుండా మహారాష్ట్ర, తమిళనాడు, కర్నాటక నుండి వేలాది మంది తరలి వచ్చి మొక్కుకొన్నారు. మొహరం ఉత్సవాల నిర్వహణలో ముందుండి ఎలాంటి ఇబ్బందులు జరగకుండా బందోబస్తు చేసిన పోలీసు అధికారులకు, సిబ్బందికి పేరు పేరున మకాన్ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలియజేశారు. అలాగే వచ్చే ఏడాది గంధపు పీరుకు బాసికం రాయచోటి శాసనసభ్యుడు గడికోట శ్రీకాంత్‌రెడ్డి ఇస్తాడని మకాన్ కమిటి సభ్యులు తెలిపారు.

కేబుల్ వైర్ చోరీ చేస్తూ పట్టుబడిన యువకుడు

సంబేపల్లి, ఆగస్టు 10ప్రభాతవార్త:

మండలంలోని రెడ్డివారిపల్లె గ్రామంలో రోడ్డు వారబిడికి సమీపంలో కేబుల్ వైర్ చోరీ చేసూ వెంకటేష్ అనే యువకుడు బుధవారం రైతులకు పట్టుబడ్డాడు. వ్యవసాయ మోటర్ బోర్ వద్ద కేబుల్ వైర్ కట్ చేస్తూ ఉండగా రైతు ఆ సమయంలో వెళ్లడంతో కంటపడ్డాడు. దీంతో అతన్ని పట్టుకున్నారు. పట్టుబడిన వ్యక్తిని గ్రామస్తులు, రైతులు విచారించారు. తాను కొండ కాడిఇళ్ల వద్ద ఉంటానని అనుమానంగా చెప్పడంతో కట్ చేసిన కేబుల్ వైర్‌తో యువకుడిని పోలీసులకు అప్పగించేందుకు తీసుకెళ్లారు. పోలీసులు విచారించి ఇలాంటి చోరీకి పాల్పడే వ్యక్తులను అరెస్ట్ చేసి రైతులకు సమస్య లేకుండా చూడాలని కోరారు.

వాలంటీర్ల తప్పిదమా.. అధికారుల నిర్లక్ష్యమా..!

ఓబులవారిపల్లె, ఆగస్టు 10, ప్రభాతవార్త:

గత 10 సంవత్సరాలుగా మానసిక వికలాంగుడి రేషన్ కార్డులో ప్రభుత్వ పింఛను తీసుకునే వాడని వేరే రేషన్ కార్డులో వీరి ఆధార్‌కార్డు జతపరచడం వల్ల వాలంటీర్ల తప్పిదం, అధికారుల నిర్లక్ష్యంతో పింఛను కోల్పోయారని కుటుంబ సభ్యులు వెళ్లి ఆవేదన వ్యక్తం చేశారు. రూ.150 పింఛను నుంచి రూ.500, రూ.2000, ఆ తరువాత రూ.2500 వరకు పింఛను వచ్చిందని షేక్ భాజా, షేక్ రబియా అనే మానసిక వికలాంగులకు గత 10 సంవత్సరాలుగా వీరికి పించను అందుతూ ఉందని, వీరి కార్డులు అదే పేరుతో ఉన్న కుటుంబ సభ్యుల పేరుపైన వేరే వారికి సంబంధించిన ప్రభుత్వ పింఛను జత పరచడంతో వీరి పింఛను రద్దు చేయడం జరిగిందని వీరి పూర్వాపరాలు అధికారులు పరిశీలించి వీటిపై ఒకే సారి పింఛను రద్దు చేయడం పట్ల మానసిక వికలాంగులైన వీరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బుధవారం ప్రభాతవార్తతో మాట్లాడుతూ వారి తండ్రి వలీ సాహెబ్ మయాం నుంచి మా పిల్లలకు మానసిక వికలాంగుల కింద ప్రభుత్వం పింఛను మంజూరయ్యేదని, తప్పుడు సమాచారంతో, అవగాహన లోపం వల్ల మా పిల్లలు మానసిక వికలాంగుల పింఛను తొలగించారని వెంటనే తప్పును సవరించి పింఛను యథావిధిగా అందేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

డిగ్రీ ఫలితాలలో యూనివర్సిటీ ప్రథమ స్థానం ఎస్.వి.డి.సి.

పోరుమామిళ్ళ, ఆగష్టు 10 ప్రభాతవార్త :

నేడు వెలువడిన డిగ్రీ సెమిస్టర్ ఫలితాలలో శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల యూనివర్సిటీ ప్రథమ స్థానంలో నిలిచిందని కరస్పాండెంట్ బి.ఓబుల్ రెడ్డి, జి.పిచ్చిరెడ్డి, కె.రామిరెడ్డి తెలిపారు. మూడవ సెమిస్టర్ నందు బి.ఎస్సీ (బి.జడ్సి) గ్రూప్‌లో వై.సంధ్య 9.89, ఎస్.జువిరియా 9.84, బిఎస్సీ (ఎంఎస్‌సిఎస్) గ్రూప్ నందు పి.మహేశ్వరి 9.84, పి.వి.ఎల్.ప్రసన్న 9.81, బిఎస్సీ (ఎంపిసిఎస్) గ్రూప్ నందు కె.క్రిష్ణవేణి 9.36, కె.భవాణి 8.55, యం.సావిత్రి 8.26 మార్కులతో ప్రథమ, ద్వితీయ స్థానాలలో నిలిచారన్నారు. మొదటి సెమిస్టర్ ఫలితాలలో బిఎస్సీ (ఎంపిసిఎస్) గ్రూప్ నందు పి.జయంతి 9.82, బిఎస్సీ (బిజెడ్‌సి) గ్రూప్ నందు ఎస్.అనూష 9.78, బి.ఎస్సీ (ఎంఎస్‌సిఎస్) గ్రూప్ నందు వై.ఇందు 9.55 మార్కులతో ప్రథమ స్థానాలలో నిలిచారని విద్యార్థిని, విద్యార్థులకు మరియు తల్లిదండ్రులకు కరస్పాండెంట్ అభినందనలు తెలిపారు. అలాగే కళాశాల ప్రారంభం నుండి నేటి వరకు శ్రీ వెంకటేశ్వర డిగ్రీ కళాశాల అగ్రగామిగా నిలుస్తుందని వారు తెలిపారు.

జ్యోతిబసు కాలనీలో అగ్నిప్రమాదం

బద్వేలు రూరల్, ఆగస్టు 10 ప్రభాతవార్త :

స్థానిక జ్యోతిబసు కాలనీలో రోజు వారీ కూలీ పనులు చేసుకుంటూ జీవనం జరుపుకునే వారి గుడిసెలు ప్రమాదానికి గురికావడం జరిగింది. ప్రమాదం విషయం తెలిసిన వెంటనే ఫైర్ సిబ్బంది హుటాహుటిన వెళ్ళి మంటలను ఆదుపు చేయడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. ప్రమాదానికి గల కారణాలు పూర్తి స్థాయిలో తెలియాల్సి ఉంది. స్థానికుల వివరాల మేరకు దాసరిగాండ్ల సుబ్బమ్మ, పుల్లయ్య, పాలేటి పెద్దక్క, గంగయ్య, సంబటూరు సుబ్బమ్మ, సుధాకర్‌ల గృహాలు దగ్ధమైనట్లు పేర్కొన్నారు. కరెంటుతోనే మంటలు చెలరేగడం జరిగినట్లు వివరించారు.

ప్రతి టీడీపీ కుటుంబానికి న్యాయం చేస్తాం

– కార్యకర్తలకు టీడీపీ అధినేత చంద్రబాబు భరోసా

పులివెందుల రూరల్, ఆగస్టు 10, ప్రభాతవార్త :

రాబోయే రోజుల్లో ప్రతి టీడీపీ కుటుంబానికి న్యాయం చేస్తామని టీడీపీ అధినేత నారా చంద్రబాబునాయుడు భరోసా ఇచ్చారు. మంగళగిరిలోని టీడీపీ జాతీయ కార్యాలయంలో బుధవారం ఎమ్మెల్సీ మారెడ్డి రవీంద్రనాథ్‌రెడ్డి ఆధ్వర్యంలో వేముల మండలం చింతలజూటూరుకు చెందిన టీడీపీ నాయకులు, కార్యకర్తలు చంద్రబాబునాయుడును కలిశారు. ఈ సందర్భంగా కార్యకర్తలను పరిచయం చేస్తూ గతంలో వైఎస్ఆర్ హయాంలో ఎన్నికల సమయంలో పోలింగ్ ఏజంట్లుగా నిలబడి టీడీపీకి అండగా ఉంటూ వైఎస్ఆర్ ప్రలోభాలకు లొంగకుండా అండగా ఉన్నారనే నెపంతో వైఎస్ఆర్ ప్రభుత్వంలో అన్యాయంగా వైఎస్ రాజారెడ్డి హత్య కేసులో ఇరికించి జీవితఖైదీగా శిక్షను అనుభవించి 2016లో టీడీపీ ప్రభుత్వ హయాంలో క్షమాభిక్ష రోజున విడుదలయ్యారన్నారు. ఇందులో అన్నారెడ్డి సాంబశివారెడ్డి, వెంకటరామిరెడ్డి, దాసిరెడ్డి లక్ష్మిరెడ్డి, సింగం చిన్న గంగిరెడ్డి, అన్నారెడ్డి రామకృష్ణారెడ్డి, ఎద్దుల ఈశ్వర్‌రెడ్డి, అన్నారెడ్డి కేశమ్‌గంగిరెడ్డి, ఎద్దుల గంగిరెడ్డి, రాగిపిండి సుధాకర్‌రెడ్డిలు చంద్రబాబునాయుడుకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సింహాద్రిపురం క్లస్టర్ ఇన్‌ఛార్జి మారెడ్డి జయభరత్‌రెడ్డి, కడప పార్లమెంట్ ఉపాధ్యక్షుడు తూగుట్ల రాఘవరెడ్డి, సీనియర్ నాయకులు అజ్జగుట్టు రఘునాథరెడ్డి కడప పార్లమెంట్ తెలుగు యువత ప్రధాన కార్యదర్శి అక్కులుగారి విజయ్‌కుమార్‌రెడ్డి, కాంబల్లె గంగాధర్‌రెడ్డి, తూగుట్ల మునిరెడ్డిలు పాల్గొన్నారు.

డిసెట్ షెడ్యూల్ విడుదల : – డిఈవో రాఘవరెడ్డి

రాయచోటి, ఆగస్టు 10ప్రభాతవార్త:

2022-24 విద్యా సంవత్సరానికి గాను రెండేళ్ల డిసెట్ షెడ్యూల్ ప్రక్రియ ఈనెల 9వ తేదీ నుండి 31వ తేదీ వరకు కొనసాగుతుందని అన్నమయ్య జిల్లా డిఈవో, రాయచోటి డైట్ ప్రిన్సిపాల్ వై. రాఘవరెడ్డిలు ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కామన్ ఎంట్రన్స్ పరీక్షలో అర్హత సాధించిన అభ్యర్థులు ఈనెల 9వ తేదీ నుండి 14వ తేదీ వరకు ఆన్‌లైన్‌లో వెబ్ అప్షన్స్ ద్వారా ఇచ్చుకోవాలన్నారు. వెబ్ అప్షన్ తీసుకున్న వారికి 16వ తేదీ నుండి 18వ తేదీ వరకు సీట్ల కేటాయింపు జరుగుతుందన్నారు. ఆగస్టు 19వ తేదీ నుండి అడ్మిషన్ లెటర్ డౌన్లోడ్ చేసుకోవచ్చన్నారు. ఆగస్టు 20వ తేదీ నుండి 22వ తేదీ వరకు అభ్యర్థులు ధ్రువ పత్రాల పరిశీలన ఉంటుందన్నారు. ఆగస్టు 31 నుండి తరగతులు ప్రారంభమవుతాయని తెలిపారు.

ఫక్కీరప్ప వ్యాఖ్యలు హాస్యాస్పదం

– టీడీపీ రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ

కమలాపురం, ఆగస్టు 10, ప్రభాతవార్త:

హిందూపురం పార్లమెంటు సభ్యుడు గోరంట్ల మాధవ్ నగ్న వీడియో మార్పింగ్ చేసిందని అనంతపురం పోలీసు సూపరింటెండెంట్ ఫకీరప్ప ప్రకటించడం చూస్తుంటే రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం కామాంధులకు అడ్డాగా మారిందని తెదేపా రాష్ట్ర కార్యదర్శి కాశీభట్ల సత్య సాయినాథ్‌శర్మ అన్నారు. కమలాపురంలో బుధవారం ఆయన మీడియాతో మాట్లాడారు. రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వంలో వ్యవస్థలన్నీ సీఎం చేతిలో కీలు బొమ్మలుగా మారిపోయాయన్నారు. ఎక్కడో లండన్‌లో వీడియో మార్పింగ్ జరిగిందని ఎస్పీ ప్రకటించడం చూస్తుంటే రాష్ట్ర ప్రజలకు వైసీపీ ప్రభుత్వ విధానం చాలా హాస్యాస్పదంగా మారిందన్నారు. ఈ విధానాల వల్ల రాష్ట్రంలో వైసీపీ ప్రభుత్వం ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లు ప్రజలు భావిస్తున్నారన్నారు.

ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో పుస్తకాల పంపిణీ

పులివెందుల, ఆగస్టు 10, ప్రభాతవార్త :

వేముల మండలంలోని మబ్బుచింతలపల్లెలో యురేనియం ప్రాజెక్టు పరిధిలోని ఎస్ఎంఎస్ కంపెనీ ఆధ్వర్యంలో కంపెనీ చీఫ్ విజిలెన్స్ ఆఫీసర్ ఖలీల్ సౌదాగర్ విద్యారిథని, విద్యార్థులకు పుస్తకాలు పంపిణీ చేశారు. మబ్బుచింతలపల్లెలోని ఎంపీపీ స్కూల్ నందు పాఠశాలలోని దాదాపు 50మంది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, పెన్సిళ్లు, ఇతరత్రా వాటిని అందించారు. ఈ కార్యక్రమంలో వైఎస్ఆర్‌సీపీ నాయకులు శివశంకర్‌రెడ్డి, అంకిరెడ్డి, ఎస్ఎంఎస్ జీఎం అకౌంటెంట్ గోవిందరావ్, మాజీ డీఎస్పీ లాల్ అహమ్మద్, ఉపాధ్యాయులు గంగిరెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

చంద్రబాబునాయుడును కలిసిన చిన్నమండెం నాయకులు

చిన్నమండెం, ఆగస్టు 10ప్రభాతవార్త:

మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు బుధవారం విజయవాడలోని టిడిపి పార్టీ కార్యాలయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని కలిశారు. ఈ సందర్భంగా దేవగుడిపల్లె మాజీ సర్పంచ్ మల్లికార్జున, దిగువగొట్టివీడు మాజీ ఎంపిటిసి ప్రతాప్‌నాయుడు, తెలుగు యువత అధ్యక్షుడు రాంప్రసాద్‌నాయుడు, మాజీ సిఎంను కలసి కార్యకర్తలు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ఆయనకు వివరించారు. అలాగే నీరుచెట్టు బిల్లులు రాని వారిని గురించి తెలియజేశారు. వచ్చేది మన ప్రభుత్వమే అన్ని సమస్యలు పరిష్కరిస్తామని భరోసా ఇచ్చినట్లు వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు యువనాయకులు పాల్గొన్నారు.

2కె రన్‌లో పాల్గొన్న కందుల విద్యాసంస్థల విద్యార్థులు

KSRM
2K RUN